APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఆదివారం | 25 జనవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 140 | పేజీలు : 12 | వెల : 5/-



పరేడ్ గ్రౌండ్స్‌లో రిహార్సల్స్ 2లో



లొంగిపోయిన మావోయిస్టులు.. 2లో



# ఇద్దరికీ నోటీసులు!

## బండి, ధర్మపురిపై కెటిఆర్ లీగల్ యాక్షన్

### పరువు తీసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్

కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసినందుకు సంజయ్, అర్వింద్‌లకు విడివిడిగా లీగల్ నోటీసులు జారీ చేశారు. 2లో

# టెండర్ రద్దు చేశారంటే స్కాం జరిగినట్టే?

- బొగ్గు కుంభకోణంపై మాజీ మంత్రి హరీష్‌రావు సూటి ప్రశ్న
- రేవంత్ రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగమని ఆరోపణలు
- అవినీతి లేదని సూటిగా చెప్పలేక, పక్కదారి పట్టించే యత్నం
- బీటింగ్ అరౌండ్ ద బుష్ లా ఏదో చెప్పి,మసిబూసి మారేడుకాయలు
- సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు మాట్లాడలేదు



(ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త)

బొగ్గు కుంభకోణం విషయంలో అవినీతి ఆరోపణలు రావడంతో నైనీ టెండర్ రద్దు చేశారంటే, స్కాం జరిగినట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు,మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగమంతానని విమర్శించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని సూటిగా చెప్పలేక, విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నైనీ టెండర్ రద్దు చేయడమే అవినీతికి నిదర్శనమని, అదే తరహాలో పిలిచిన మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా బీటింగ్ అరౌండ్ ద బుష్ లా ఏదో చెప్పి, మసిబూసి మారేడు కాయ చేసారు. మీరెన్ని సాకులు చెప్పినా మీ కాంగ్రెస్ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగింది నిజం. అందులో రేవంత్ రెడ్డి బామ్మర్ది రింగ్ మెన్ గా పాత్ర పోషించింది నిజం. నేను సూటిగా అడుగుతున్నా. ఏ స్కాం జరగకుంటే నైనీ టెండర్లను రద్దు

మిగతా 2వ పేజీలో...



## దేశవ్యాప్తంగా 18వ రోజ్‌గార్ మేళా

- 61వేల మందికి నియామక పత్రాలు అందించిన మోదీ

2లో



## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సెషన్స్

- 27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు

2లో



# సర్కారుకు బొగ్గు సెగ!

నైనీ బ్లాక్‌పై విచారణ.. రంగంలోకి కేంద్ర బృందం

- కేంద్రం దర్యాప్తుతో అధికార పార్టీలో వణుకు
- రాజకీయ రణక్షేత్రంగా సింగరేణి కాలరీస్
- సింగరేణిలో కేంద్రం వాటా 49శాతం
- ఆర్థిక పతనం అడ్డుకొనే బాధ్యత కేంద్రానిదే
- నైనీ కోల్ టెండర్ల యవ్వారం సర్కారుకు సవాలే
- బీజేపీ పోరాటం రాజకీయంగా కలిసొచ్చేనా?

సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉంది. సంస్థ ఆర్థిక పతనాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని కిషన్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. సంస్థను భ్రష్టు పట్టిస్తున్న అక్రమాలను వెలికితీయడం ద్వారా పారదర్శకత తీసుకువస్తామని, అవసరమైతే ఈ మొత్తం వ్యవహారంపై సీబీఐ విచారణకు కూడా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీగా ఉంటే సీబీఐ విచారణకు అనుమతించాలని ఆయన కోరడం చర్చనీయాంశమైంది.

(ప్రత్యేకప్రతినిధి- నీలగిరివార్త)

తెలంగాణ ఆర్థిక వెన్నెముక సింగరేణి కాలరీస్ ఇప్పుడు రాజకీయ రణక్షేత్రంగా మారింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా జి.కిషన్‌రెడ్డి తన అధికారాలను ప్రయోగిస్తూ సింగరేణిలో జరుగుతున్న లావాదేవీల పై విచారణకు ఆదేశించడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ప్రధానంగా ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ టెండర్ల రద్దు, గతంలోని తాడిచర్ల మైనింగ్ కేటాయింపుల్లో జరిగినట్లు చెబుతున్న అక్రమాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో కోల్ డిప్యూటీ డైరెక్టర్ చేత్న శుక్లా, కోల్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వర్ నేతృత్వంలో ఉన్నతాధికారుల బృందం రంగంలోకి దిగారు.

**రేవంత్ రెడ్డి సర్కారుకు సవాల్**

మరోవైపు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని కిషన్ రెడ్డి ఆరోపిస్తుండటం రేవంత్ రెడ్డి సర్కారుకు మింగుడుపడటం లేదు. ముఖ్యంగా సైట్ విజిట్ సర్టిఫికేట్ వంటి వింత నిబంధనలను తెరపైకి తెచ్చి, ముందస్తుగా నిర్ణయించుకున్న వారికే కాంట్రాక్టులు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలోని ఇతర బొగ్గు కంపెనీలు అనుసరిస్తున్న పారదర్శక విధానాలకు భిన్నంగా సింగరేణిలో ఈ వింత షరతులు ఎందుకని

మిగతా 2వ పేజీలో...



## ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

- తక్షణమే మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
- భారీగా పొగ, మంటలు చెలరేగడంతో ట్రాఫిక్ జామ్

2లో



## నుమాయిష్‌కు రాకండి

- అగ్నిప్రమాదంతో సీపీ సజ్జనార్ సూచన

2లో

# సింగరేణిపై దుష్ప్రచారం.. కట్టుకథలు

- సైట్ విజిట్ నిబంధన గతంలోదే
- ఎవరి ప్రయోజనం కోసం.. ఎవరు చేస్తున్నారు
- ఒకరు కథనం..మరోకరు లేఖ.. ఇంకొకరు విచారణ
- వీరికి ఉన్న సబంధం ఏమిటో ప్రజలకు తెలియాలి
- సింగరేణిపై కిషన్ రెడ్డి విచారణను స్వాగతిస్తున్నాం
- అన్ని వ్యవహారాలపై విచారణ జరగాలన్నదే తన అభిప్రాయం
- మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి



హైదరాబాద్- నీలగిరివార్త :

సింగరేణి పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు రాతలు రాస్తున్నారని, ఈ నినాదాల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? అంటూ ప్రశ్నలు సంధించారు. అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతూ, కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహించారు. శనివారం నాడు ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిపై

మిగతా 2వ పేజీలో...

## సింగరేణపై శ్వేతపత్రం విడుదల చేయాలి 2లో

# సొంత చెల్లెలే ఫోన్ ట్యాప్ బారిన పడ్డారు

- కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలి
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ మహేశ్ గౌడ్



హైదరాబాద్- నీలగిరివార్త:

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేస్తున్న విమర్శలపై పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. వ్యక్తిగత హననం జరుగుతోందని కెటిఆర్ అనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ పరిధిలోనే విచారణ సాగుతోందని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే అధికారంలోకి రాగానే చర్యలు ఉండేవని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెటిఆర్ ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఇద్దరి మధ్య సంభాషణ వినడం

మిగతా 2వ పేజీలో...



## మానుకోట జిల్లాలో విషాదం

- వ్యవసాయ బావిలో పడి తండ్రీకొడుకుల మృతి
- బలరాం తండాలో తీవ్ర విషాదం

2లో

# నగరిలో చంద్రబాబు పర్యటన

- 5వేల ఎకరాల్లో ఎకనమిక్ క్లస్టర్ ఏర్పాటుకు హామీ
- కృష్ణాజలాలను తరలించాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ వినతి



చిత్తూరు- నీలగిరివార్త :

నగరి నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు విస్తృత పర్యటన చేపట్టారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు చంద్రబాబు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నగరి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణ ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులకు శానిటరీ పరికరాలను అందజేసి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన కార్మికులను అభినందించారు. ఆ తర్వాత స్టాల్స్‌ను సందర్శించిన సీఎం.. ప్రకృతి వ్యవసాయం విషయంలో అధికారులను ప్రశ్నించారు. వారి సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరికి 5000

మిగతా 2వ పేజీలో...

# తెలంగాణ జాగృతి సింహ గర్జన

- స్థానిక ఎన్నికల బరిలో దిగేలా మాస్టర్ ప్లాన్
- ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తు పై పోటీ



హైదరాబాద్- నీలగిరివార్త:

రాజకీయంగా బలపడడానికి అసవరమైన రీతిలో జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగులు వేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇందుకు అవసరమైన విధంగా పునాదులు వేయాలని చూస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక ఎన్నికల్లో నిలబడాలన్న దిశగా వ్యూహం వేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి నేతలు స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి దిగనున్నారు. మున్సిపాలిటీలతోపాటు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లోనూ సింహం గుర్తుతో పోటీ చేయాలని తెలంగాణ జాగృతి నాయకత్వం నిర్ణయించింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో సంప్రదింపులు పూర్తి చేసిన తెలంగాణ జాగృతి నాయకత్వం.. ఆ పార్టీకి చెందిన సింహం గుర్తుతో ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించింది. ఇటీవల జరిగిన చర్చల్లో ఈ అంశంపై ఏఐఎఫ్‌బీ పార్టీ, తెలంగాణ జాగృతి మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల

మిగతా 2వ పేజీలో...

నీలగిరి వార్త
ఆదివారం
25 జనవరి 2026

# బండి, ధర్మపురికి కెటిఆర్ లీగల్ నోటీసులు

**పరువు తీసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్**



**హైదరాబాద్- నీలగిరివార్త :** కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసినందుకు సంజయ్, అర్వింద్‌లకు విడివిడిగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్టు కేటీఆర్ తెలిపారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అడ్డగోలుగా మాట్లాడిన వీరు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం దురుద్దేశం పూర్వకంగా, రాజకీయాల కోసం దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు బండి సంజయ్, అర్వింద్‌లకు కేటీఆర్ తన న్యాయవాదులతో నోటీసులు పంపించారు. కేటీఆర్ కుటుంబం ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు సంపాదించిందని, సెలబ్రిటీల ఫోన్లు ట్యాప్ చేశారంటూ ఈనెల 23న ప్రెస్ మీట్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే బండి సంజయ్‌పై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తున్నప్పటికీ, మళ్లీ అదే తరహాలో తప్పుడు ఆరోపణలు చేయడం దురుద్దేశపూర్వకమని మండిపడ్డారు. మరోవైపు ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పంపిన నోటీసులో ఆయన చేసిన వ్యక్తిగత దూషణలను తప్పుబట్టారు. డ్రగ్స్ సేవించడం, సరఫరా చేస్తున్నారంటూ అర్వింద్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా 18వ రోజ్‌గార్ మేళా

**61,000 మందికి నియామక పత్రాలు అందించిన మోదీ**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దేశవ్యాప్తంగా శనివారం జరిగిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. కొత్తగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా 45 కేంద్రాల నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మొత్తం నియామకాల్లో 49,200.. హోంమంత్రిత్వ శాఖ, పారామిలిటరీ దళాలకు సంబంధించినవని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలకు బిఆర్ఎస్ ఇన్‌ఛార్జ్‌లు

**మున్సిపాలిటీల వారీగా సమన్వయ కర్తల నియామకం**

**హైదరాబాద్- నీలగిరివార్త :** పురపాలక ఎన్నికల కోసం బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిలను నియమించింది. త్వరలో ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల జాబితాను ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ను ఒక సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం సమన్వయకర్తల ప్రధాన బాధ్యత అని కేటీఆర్ తెలిపారు.

# లొంగిపోయిన మావోయిస్టులు..

**నీలగిరి వార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :**



రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా ఎదుట 8 మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ మావోయిస్టులు శనివారం లొంగిపోయారు. ఈ ఎనిమిది మంది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ మరియు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారని అన్నారు. ధర్మాజీ శ్రీకాంత్ వెల్గటూర్ మండలం జగిత్యాల జిల్లా, ఛతీస్ ఘడ్ రాష్ట్రం నుండి పొడియం కాములు, ముడియం జోగ, కుంజం లక్కె, మోదం భీమ, కుంజం ఉంగా, ముడికం సుక్రం, ముడియం మంగు ఉన్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, ఆర్ ఐ శేఖర్, ఆర్ ఎస్ ఐ లు వెంకట్, శివ, తదితరులు పాల్గొన్నారు

# నుమాయిష్‌కు రాకండి

**అగ్నిప్రమాదంతో సజ్జన్నార్ సూచన**



**హైదరాబాద్ - నీలగిరివార్త:** నాంపల్లిలోని ఫర్నిచర్ షాపులో జరిగిన అగ్నిప్రమాదం కారణంగా నుమాయిష్‌ను ఒకరోజు నాంపల్లి నుమాయిష్‌ను సందర్శకులు వాయిదా వేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. అగ్నిప్రమాదం కారణంగా ఘటనా ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించిందని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, సందర్శకులు తమ ఎగ్జిబిషన్ పర్యటనను ఆదివారానికి వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని పరభుత్వం ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బ్జడెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు కేంద్ర బ్జడెట్ 2026-27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు.

# నాంపల్లి ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

**తక్షణమే మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది**

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ నగరంలోని రద్దీ ప్రాంతమైన నాంపల్లిలో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక ఫర్నిచర్ షోరూమ్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు నిమిషాల వ్యవధిలోనే భవనం మొత్తానికి వ్యాపించాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నాంపల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఒక నాలుగు అంతస్తుల కమర్షియల్ భవనంలో ఈ ప్రమాదం సంభవించింది. భవనం కింద ఉన్న సెల్లార్‌లోని హోల్‌సేల్ ఫర్నిచర్ షాపులో మొదట మంటలు ప్రారంభమయ్యాయి. లోపల ఫర్నిచర్ సామాగ్రి అధికంగా ఉండటంతో మంటలు వేగంగా పై అంతస్తుల వరకు వ్యాపించాయి. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో జనం పరుగులు తీశారు. ప్రమాద సమయంలో భవనంలో ఇద్దరు నుండి నలుగురు పిల్లలు చిక్కుకున్నట్లు వార్తలు రావడంతో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. అయితే, అగ్నిమాపక సిబ్బంది రాకముందే స్థానిక యువకులు సాహసించి భవనంలోకి వెళ్లి పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. భవనంలోని మిగిలిన కుటుంబాలను , పక్కనే ఉన్న రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లోని నివాసితులను అధికారులు వెంటనే ఖాళీ చేయించారు.

# సింగరేణపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇద్దరూ దోపిడీ దారులే
- ఉమ్మడి ఏపిని మించి సింగరేణి గనుల దోపిడీ
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్- నీలగిరివార్త:**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నాయని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని ఆరోపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన.. మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. 2014 నుంచి ఇప్పటివరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే.. గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారని ఆరోపించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే.. బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెబుతున్నారని ప్రస్తావించారు. సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందని ఆరోపించారు. సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దని బండి అన్నారు. సింగరేణి అవకతవకలకు



సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో అవి తారుమారు చేసే ప్రమాదముందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సింగరేణిపై దుష్ప్రచారం.. కట్టుకథలు

మొదటిపేజీ తరువాయి..



కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. 'ఒకరు కథనం రాశారు, మరొకరు లేఖ రాశారు, ఇంకొకరు విచారణకు ఆదేశించారు, ఈ ముగ్గురికీ ఉన్న సంబంధం ఏంటి' అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సింగరేణి అటానమస్ సంస్థ అని, అన్ని నిర్ణయాలు వారే తీసుకుంటారని భట్టి తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రావడం, విచారణ జరిపించడాన్న స్వాగతిస్తున్నామని చెప్పారు. సింగరేణిలో తాను వచ్చాకే సైట్ విజిట్ నిబంధన వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, నిజాలు బయటకు రావాలని, ప్రజలకు తెలియాలని చెప్పుకొచ్చారు. 2018లోనే సైట్ విజిట్ నిబంధనను కోల్ ఇండియా తీసుకొచ్చిందని, 2021లో ఎన్ఎమ్‌డీసీ కూడా అమలు చేసిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 2023లో సింగరేణిలోనూ సైట్ విజిట్ కండీషన్ అమల్లోకి వచ్చిందని, సీ-ఎమ్‌పీడీఐ డాక్యుమెంట్‌లో సైట్ విజిట్ తప్పనిసరని ఉందని చెప్పారు. 2018, 2021లో డిప్యూటీ సీఎం భట్టి లేదని, కాంగ్రెస్ లేదని ఆయన గుర్తు చేశారు. దేశంలోని పలు కేంద్ర, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ అమలు చేస్తున్నాయన్నారు. రైల్వే, హిందుస్థాన్ కాపర్స్, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ, మహారాష్ట్ర ప్రభుత్వ టెండర్లలోనూ ఈ నిబంధన ఉందని భట్టి పేర్కొన్నారు. సైట్ విజిట్ ఎక్కడా లేదన్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దురుద్దేశంతో రాసిన ఓ కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని, అపోహలు పెరుగుతాయని వెంటనే టెండర్లు రద్దు చేశామని భట్టి తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లకు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని, దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లయ్ చేసే పరిస్థితి లేదని చెప్పారు. 2022లో నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానం మార్చారని వెల్లడించారు. సింగరేణి 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5 టెండర్లే జరిగాయని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# టెండర్ రద్దు చేశారంటే స్కాం జరిగినట్టే?

మొదటిపేజీ తరువాయి..



చేస్తున్నట్లు ఎందుకు ప్రకటించారు? నిన్న బయటపెట్టిన మరో కుంభకోణం సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు ఒక్క మాట కూడా ప్రెస్ మీట్ లో మాట్లాడలేదని నిలదీశారు. నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్ని టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు? సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను బిఆర్ఎస్ మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్దాలు అయిపోవు. జరిగిన స్కాంలు, స్కీంలుగా మారిపోవని స్పష్టం చేశారు.

**కుంభకోణంపై విచారణకు లేఖ రాస్తా**

సైట్ విజిట్ నిబంధనను 2018లోనే మొదలైందని చెప్పి, దానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉదాహరణలుగా చెప్పి ఏం చెప్పదలుచుకున్నారు? అది తప్పు కాకుంటే నైనీ ఎందుకు రద్దు చేసినట్లు? ఇదే సైట్ విజిట్ విధానం సింగరేణిలో కూడా అమలు చేసామని ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు ధన్యవాదాలని అన్నారు. భట్టి గారూ! మీరంటే నాకు చాలా గౌరవం. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై విచారణ జరగాలంటే సిట్టింగ్ జడ్జీ లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సీబీఐ మాత్రమే చేయగలవు అన్న ఉద్దేశంతోనే లేఖ రాసాను. మీరు నిజంగా రేవంత్ రెడ్డి, అతని బావమరిది కుంభకోణం మీద నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తాను అని హామీ ఇస్తే మీకూ లేఖ రాయడానికి సిద్దమని హరీష్‌రావు స్పష్టం చేశారు.

# నగరిలో చంద్రబాబు పర్యటన

మొదటిపేజీ తరువాయి..

ఎకరాలతో ఎకనమిక్ క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సోమశిల నుంచి స్వర్ణముఖి ప్రాజెక్టు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ మాట్లాడుతూ.. తమ నియోజకవర్గానికి కృష్ణమ్మ నది నీటిని తీసుకురావాలని కోరారు. తాగునీటిలో రంగు కలుస్తున్న సమస్య ఉందని, దానికి త్వరితగతిన పరిష్కారం చూపాలని సీఎంను కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని.. అది మన జీవన విధానంగా మారాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం నగరిలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాసేవలో పాల్గొని సమస్యలను పరిష్కరించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో



స్వచ్ఛాంధ్రను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వదిలివెళ్లిన లెగసీ వేస్ట్‌ను ఏడాదిన్నరలో పూర్తిగా తొలగించామని చంద్రబాబు తెలిపారు. పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేస్తున్నామని, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

# సొంత చెల్లెలే ఫోన్ ట్యాప్ బారిన పడ్డారు

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని అన్నారు. కెటిఆర్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ కుటుంబం అలీబాబా 420 దొంగల మాదిరిగా దోపిడీకి పాల్పడిందని మహేశ్ గౌడ్ తీవ్రవిమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ స్టువర్ట్ పురం దొంగల బ్యాచా మారిందన్నారు. ఆరనీకుమా ఈకార్తీకదీపం అనే ముందు, మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దీపం ఆరిపో కుండా చూసుకోవాలని సెటైర్లువేశారు. ఫోన్ ట్యాపింగ్పై కెటిఆర్ మాట్లాడటం పూర్తిగా హాస్యాస్పదమన్నారు. తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే ఇప్పటివరకు సరైన సమాధానం చెప్పలేదని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు చాలాతీవ్రమైనదని, దీనిని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని స్పష్టం చేశారు. అధికారులకు కూడా పరిమితులు ఉంటాయని అన్నారు. కాళేశ్వరం అవినీతి పై కెసిఆర్ కుటుంబంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ను తాను నేరుగా ప్రశ్నిస్తున్నానని చెప్పారు. అలాగే బిజెపి నేతలపై ఉన్న ఇడి కేసులు ఎందుకు పెండింగ్లో ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ కీలక ప్రశ్న లేవనెత్తారు. దేశ భద్రతకు ముప్పుగా మారే శక్తులపై మాత్రమే ఫోన్ ట్యాపింగ్ జరుగు తుందని, అలాంటప్పుడు సినిమావాళ్లఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. నక్సలైట్లతో లావాదేవీలు జరుగుతున్నాయన్న అనుమానంతో తన ఫోన్ను కూడా ట్యాప్ చేశారని తెలిపారు. కెసిఆర్ కుటుంబంలో తగాదాలకు అసలు కారణం వాటాల పంపకంలో తేడాలేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ పాలనలో కేవలం మూడు నెలల్లోనే 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఆరోపించారు. తన మిత్రుడి ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని తెలిపారు.



# పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర రిహార్సల్స్

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో, నగరంలోని పరేడ్ గ్రౌం డ్‌లో రిహార్సల్స్‌ను అధికారులు నిర్వహించారు. ఈ రిహార్సల్స్‌లో త్రివిధ దళాల అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పరేడ్ విన్యాసాలను అభ్యసించారు. పరేడ్‌లో భాగంగా మార్చ్‌పాస్ట్, గౌరవ వందనం, ఇతర సాంప్రదాయ కార్యక్రమాలను క్రమబద్ధంగా సాధన చేశారు. భద్రతా ఏర్పాట్లను మల్కాజిగిరి కమిషనర్ అవినాష్ మహంతి పరిశీలించారు. వేడుకలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఈ రిహార్సల్స్ ఎంతో ఉపయోగపడతాయన్నారు.

# సర్కారుకు బొగ్గు సెగ!

మొదటిపేజీ తరువాయి..

ఆయన ప్రశ్నిస్తున్నారు. ఇది పరోక్షంగా కొత్త ప్రభుత్వంలోని పెద్దలను లక్ష్యంగా చేసుకున్నట్లు కనిపిస్తోంది.

**సింగరేణి రక్షణ బాధ్యత కేంద్రానిదే**

సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉంది. సంస్థ ఆర్థిక పతనాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని కిషన్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. సంస్థను భ్రష్టు పట్టిస్తున్న అక్రమాలనువెలికితీయడం ద్వారా పారదర్శకత తీసుకువస్తామని, అవసరమైతే ఈ మొత్తం వ్యవహారంపై సీబీఐ విచారణకు కూడా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీగా ఉంటే సీబీఐ విచారణకు అనుమతించాలని ఆయన కోరడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లోచర్చనీయాంశమైంది.

# తెలంగాణ జాగృతి సింహ గర్జన

మొదటిపేజీ తరువాయి..

కవిత ఇప్పటికే రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ పక్రియలో వేగం పెంచారు. అయితే, పార్టీ రిజిస్ట్రేషన్ పూర్తి కావడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందని అంచనా. ఈలోపు రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలతోపాటు జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లోనూ ఏఐఎఫ్‌బీ సింహం గుర్తుతో బరిలోకి దిగాలని జాగృతి నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ జాగృతి నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆమె వల్ల ప్రధానంగా నష్టపోయేది బిఆర్ఎస్ పార్టీయే. ఇది కాంగ్రెస్‌కు లాభించగలదు. అలాగే బిజెపికి కొంత దెబ్బతినగలదని అంటున్నారు.

# వ్యవసాయ బావిలో పడి తండ్రీకొడుకుల మృతి

**బలరాం తండాలో తీవ్ర విషాదం**

**మహబూబాబాద్ - నీలగిరివార్త:** మహబూబాబాద్ మండలం బలరాం తండాలో వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన తండ్రి, కుమారుడు ప్రమాదవశాత్తు బావిలో పడి ప్రాణాలు కోల్పోవడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బలరాం తండాకు చెందిన కేలోత్ మదన్ (40) తన రెండేళ్ల కుమారుడు జశ్వంత్‌తో కలిసి వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో చిన్నారి జశ్వంత్ ప్రమాదవశాత్తు బావిలో జారిపడినట్లు తెలుస్తోంది. కుమారుడిని రక్షించాలనే ఆతురతతో తండ్రి మదన్ ఎలాంటి ఆలోచన లేకుండా బావిలోకి దూకాడు. అయితే బావిలో లోతు ఎక్కువగా ఉండటం, నీటి మట్టం అధికంగా ఉండటంతో ఇద్దరూ బయటకు రావలేకపోయారు. సమాచారం అందుకున్న తండావాసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. స్థానికుల సహకారంతో తండ్రి మదన్ మృతదేహాన్ని బావిలో నుంచి వెలికి తీశారు. అయితే చిన్నారి జశ్వంత్ మృతదేహం కోసం ఇంకా బావిలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనతో బలరాం తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
ఆదివారం
25.01.2026

# అంతర్గామలో ఉచిత పశు వైద్య శిబిరం

**నిలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 24:**

సిర్గాపూర్ మండల పరిధిలోని అంతర్గామ గ్రామంలో శనివారం నాడు జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యం శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం మరియు పునరుత్పత్తికి యోగ్యమైన పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించి తగిన మందులను అందజేయడం జరిగింది అలాగే దూడలకు నట్టల నివారణ మందులను వేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి జెసి క్రాంతి రైతులకు పశుపోషణ.. వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు మరియు కృత్రిమ గర్భధారణ టీకాల వల్ల మేలు జాతి పశుసంపద గురించి లింగ నిర్ధారణ టీకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు గోపాలమిత్ర సూపర్వైజర్ తుక్కారెడ్డి గోపాల మిత్రులు సి హెచ్ మల్లేశం ,జి నాగు గొండ, ఎం సుమంత్, పి రాజేందర్రావు రైతులు పాల్గొన్నారు.



# కామారెడ్డి లో ట్రిబుల్ ఇంజన్ సర్కారు రావాలి

- బీజేపీ కౌన్సిలర్ లను గెలిపించి బీజేపీ చైర్మెన్ చేస్తే ఎమ్మెల్యే తో కలిపి ట్రిబుల్ ఇంజన్ సర్కారు వస్తుంది
- అప్పుడే ఏ ఆటంకం లేకుండా అభివృద్ధి అవుతుంది
- జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టి పోటీ ఇస్తుంది
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి లో ట్రిబుల్ ఇంజన్ సర్కారు రావాలనీ అన్నారు. ప్రతి వార్డులో బీజేపీ కౌన్సిలర్ లను గెలిపించి బీజేపీ అభ్యర్థిని చైర్మెన్ చేస్తే మీూా తో కలిపి ట్రిబుల్ ఇంజన్ సర్కారు వస్తుందనీ అప్పుడు ఏ ఆటంకం లేకుండా అభివృద్ధి అవుతుందనీ అన్నారు. జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టి పోటీ ఇస్తుందనీ ప్రతి వార్డులో బీజేపీ కార్యకర్త గెలుపు కోసం పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పని చేయాలని అన్నారు.




# డిసిపి భాస్కర్ కు శుభాకాంక్షలు తెలిపిన జిఎం రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డీసీపీ భాస్కర్ ను శనివారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ కలిశారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ భాస్కర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు జిఎం రాధాకృష్ణ అన్నారు.




# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకటేశం

- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- 300 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణనికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకటేశం శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో 300 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు వెంకటేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు..గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీలో పనిచేసిన పార్టీ అవమాన పరిచిందని అన్నారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.







## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్స్,

# ఎక్సైజ్ శాఖ షాక్!

- మునుగోడు నియోజకవర్గంఎమ్మెల్యే కు దిమ్మతిరిగే షాక్!
- రాజగోపాల్ రెడ్డి అనుచరులు మూసివేసిన వైన్ షాపులు
- మూసివేసినవైన్ షాపుల్ని అధికారులు దగ్గరుండి తెరిపించిన సంఘటన

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్స్, ఎక్సైజ్ శాఖ అధికారులు దిమ్మతిరిగే షాక్ ఇచ్చారుసంస్థాన్ నారాయణపూర్‌లో రాజగోపాల్ రెడ్డి అనుచరులు మూసివేసిన వైన్ షాపులను అధికారులు దగ్గరుండి తెరిపించారు. ఎక్సైజ్ శాఖ అధికారుల పహారాలో ఉదయం నుండి మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి.కాగా, మా సార్ చెప్పిన టైంకే వైన్ షాపులు తెరవాలి. లేదంటే షాపులు మొత్తానికి మూసేస్తాం అని మునుగోడు నియోజకవర్గంలో వైన్ షాపుల ముందు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులు వీరంగం సృష్టించిన విషయం తెలిసిందే!నియోజకవర్గంలో వైన్ షాపులు మధ్యాహ్నం 1 గంటకు పర్మిట్ రూమ్ సాయంత్రం 6 గంటలకు తెరవాలని రాజగోపాల్ రెడ్డి హుకుం జారీ చేసినట్లు సమాచారం. దీంతో సంస్థాన్ నారాయణపూర్‌లో తెరిచి ఉన్న వైన్ షాపు నిర్వాహకులపై దాడికి తెగబడి, షాపును ఎమ్మెల్యే కోమటిరెడ్డి అనుచరులు మూసివేయించారు. దీంతో వైన్ షాపు నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన అధికారులు ఉదయం నుంచే మందు బాబుల కోసం దగ్గరుండి షాపులు తెరిపించి ఎమ్మెల్యేకు షాక్ ఇచ్చారు. ఇప్పుడు మునుగోడులో ఇదే హాట్ టాపిక్‌గా మారింది.




# ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంగం భవనానికి భూమి పూజ

- ప్రభుత్వ విప్ అది. శ్రీనివాస్ చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి. సత్యం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల వేములవాడ లోని గుమ్మి. పుల్లయ్య భవన్ వద్ద జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ అది. శ్రీనివాస్ చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి. సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంగం భవనానికి భూమి పూజ చేసి, నిధులు మంజూరు చేయడం పట్ల ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు హార్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ 2 వ బైపాస్ లోగల కూరగాయల మార్కెట్ షాప్ ల నిర్మాణం త్వరగతిన పూర్తి చేయాలని, బాత్రూం ల సౌకర్యం కల్పించాలని, వాహనాల దుమ్ము -దూలితో ఇబ్బంది అవుతుందని ఏఐటీయూసీ అనుబంధ కూరగాయల విక్రయ దారుల సంగం నాయకురాలు కోకాపెల్లి. శాంత ఆధ్వర్యంలో కూరగాయల విక్రయదారులు విజ్ఞాపనా పత్రం ఇవ్వడం జరిగింది దుంద్రపెల్లి రవీందర్ ఆధ్వర్యంలో విజ్ఞాపనా పత్రం ఆది శ్రీనివాస్ కి ఇస్తూ గ్రామపంచాయతీ కార్మికులకు 2 నెలల పెండింగ్ వేతనాలు నేరుగా కార్మికుల అకౌంట్ లలో వేసేలా చూడాలని, మినిమం వేజెస్ ప్రకారం 26 వేలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, నేలనేలా జీతాలు చెల్లించాలని, కార్మికులను రెగ్యులర్ చేయాలని, అర్హతను బట్టి ప్రమోషన్ ఇవ్వాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద. సుదర్శన్, అజ్జ. వేణు, ఎల్ల. దేవరాజు, గాజుల. పోశెట్టి, వద్దెపెల్లి. లక్ష్మన్ కేవి అనసూర్య, పోశెట్టి, క్రాంతి, ఆంజనేయులు, సిపిఐ నాయకులు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.









# రైతు భరోసాపై స్పష్టత ఏది..?

- ప్రభుత్వం వెంటనే కార్యాచరణ ప్రకటించాలి
- టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 24:**

రైతు భరోసాపై స్పష్టత ఏది..? అని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్ళితే శనివారం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన హింగే భాస్కర్ మీడియాతో టిఆర్ఆర్ఎస్ నేతలతో కలిసి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు సంవత్సరానికి రూ. 15000 చొప్పున రైతు భరోసా అందిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు పథకం అమలుపై స్పష్టత ఇవ్వక పోవడం వల్ల రైతుల్లో అయోమయం నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా రూపొందించిన రైతు భరోసా పథకాన్ని క్రమబద్ధంగా పారదర్శకంగా అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. ప్రతి పంట కాలములో రైతులకు భరోసాగా నిలవాల్సిన ఈ పథకం విషయంలో స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం వల్ల ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్న విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల కంటే మెరుగైన పాలన రైతులకు మరింత మేలు జరుగుతుందన్న ఆశతో.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతుల ఆశలు, విశ్వాసాలు దెబ్బతినకుండా చూడాలంటే రైతు భరోసా పథకం అమలుపై తక్షణమే స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రతి సంవత్సరం ఏ తేదీ వరకు ఎంత మొత్తాన్ని ఏ విధంగా రైతులకు అందించనున్నారో ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించి రైతులు అయోమయానికి గురికాకుండా చూడాలని రాష్ట్ర రైతులు వినయపూర్వకంగా బలంగా కోరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, అంబీర్ శ్రీనివాస్, కోదాటి మాధవరావు, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.



# శభాష్ శృతి పుట్టపాక జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని

- రాష్ట్రస్థాయి పోటీలలో రెండవ స్థానం కైవసం
- అభినందించిన ఎంఈఓ, హెచ్ఎం, ఉపాధ్యాయులు

**నారాయణపురం నీలగిరి వార్త**

టెక్నాలజీ ఎంటర్టైన్మెంట్ డిజైన్ మీడియా సంస్థ నిర్వహించిన ఇంగ్లీష్ పై పోటీ ప్రసంగంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని పుట్టపాక జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని వెనిగళ్ళ శృతి కైవసం చేసుకుంది.
పుట్టపాక గ్రామానికి చెందిన వెనిగళ్ళ విజయ్ కుమార్ చంద్రకళ కుమార్తె శృతి జిల్లా స్థాయిలో ప్రధమ స్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికై శనివారం హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో రెండవ స్థానాన్ని కైవసం చేసు కుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు తెలిపారు. తెలంగాణ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్, తెలంగాణ మరియు భారతి ఎయిర్టెల్ ఫౌండేషన్ సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా టెక్నాలజీ ఎంటర్టైన్మెంట్ డిజైన్ మీడియా సంస్థ పోటీలు మరియు ఇంగ్లీష్ ఒలింపియాడ్ నిర్వహించాయి. ఈ పోటీలు పాఠశాల స్థాయి నుండి ప్రారంభమై రాష్ట్ర స్థాయి వరకు కొనసాగాయి. మా పాఠశాల జెడ్పిహెచ్ఎస్ పుట్టపాక విద్యార్థిని వెనిగళ్ళ శ్రుతి తన అద్భుతమైన ప్రదర్శనతో రాష్ట్ర స్థాయికి చేరుకుంది. రాష్ట్ర స్థాయిలో ఆమె 2వ స్థానం సాధించింది. జరిగిందని వారు



తెలిపారు. గ్రామీణ ప్రాంత ఉన్నత పాఠశాల నుండి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందడం తమ పాఠశాలకే గర్వకారణమని తెలిపారు. అనురాగ విశ్వవిద్యాలయంలో జరగగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి. వెంకటేశ్వరరావు వెంట రాగా పాఠశాల విద్యార్థిని వెనిగళ్ళ శృతి తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలలో పాల్గొనడానికి వెళ్లి రాష్ట్రస్థాయి ద్వితీయ స్థాయిలో రెండవ స్థానం సాధించినట్లు వారు తెలిపారు.

# 27న మద్దిరాలకు మందకృష్ణ మాదిగ రాక

### కర్ల రాజేష్ సంతాప సభను విజయవంతం చేయండి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ

**మద్దిరాల నీలగిరి వార్త జనవరి 25**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజక వర్గం మద్దిరాల మండలంలో శనివారం ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడకు చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ ను ఇల్లీగల్ కస్టడీలోకి తీసుకొని చిలుకూరు మండల ఎస్సై సురేష్ రెడ్డి మరియు కోదాడ రూరల్ ప్రతాప్ లింగం లు చిత్రహింసలకు గురిచేసి రాజేష్ ను చంపారని ఈ సంఘటన జరిగి రెండు నెలలు కావస్తున్న ఇప్పటివరకు చిలుకూరు ఎస్సైని సస్పెండ్ చేయకుండా సూర్యాపేట జిల్లా పోలీసు అధికారులు కాపాడుతున్నారని రాజేష్ ఘటనలో ఉన్న హోంగార్డు నుండి ఎస్పీ వరకు పోలీసులకు చట్టపరమైన శిక్ష పడేంత వరకు ఎమ్మార్పీఎస్ గత రెండు నెలలుగా పోరాడుతుందని అన్నారు సూర్యాపేట జిల్లా యంత్రాంగం కర్ల రాజేష్ మృతికి సంబంధించిన ఆధారాలను సాక్షాలను లేకుండా చేయాలని ప్రయత్నిస్తుంది ఎమ్మార్పీఎస్ ఆధారాలను సేకరించి నిరంతరం సమాజం ముందు పెడుతూ పోరాడుతుందని అన్నారు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా కర్ల రాజేష్ ఘటనపై ఎమ్మార్పీఎస్ ఉద్యమ కార్యచరణ కొనసాగుతుందని అందులో భాగంగా ఈనెల 27న మద్దిరాలకు మంద కృష్ణ మాదిగ వస్తున్నారని అన్ని గ్రామాల మాదిగ ప్రజలు మండల వివిధ రాజకీయ పార్టీల ప్రజా సంఘాల కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క సంతాప సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు



కందుకూరు సోమన్న మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ రామకృష్ణ మాదిగ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పాల్వాయి బాలయ్య మాదిగ మద్దిరాల మండల ఇన్చార్జ్ శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి నియోజకవర్గ నాయకులు కందుకూరి శ్రీనివాస్ మాదిగ పాల్వాయి పరుశు రాములు గంగాధరి లక్ష్మీకాంత్ కొడిశాల లింగయ్య గోల్కొండ మల్లేష్ కొమ్ము అంజయ్య సుంచు వెంకన్న రాంపాక వెంకన్న మాదాసు దయాకర్ మీసాల ఉపేందర్ రాంపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి వేముల అశోక్

- బిజెపి పార్టీ జిల్లాఅధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**
**జనవరి 24**

కోదాడ పట్టణం నివాసి కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన బీజేపీ రాష్ట్రప్రధానకార్యదర్శి శ్రీ వేముల అశోక్ , బీజేపీ జిల్లాఅధ్యక్షరాలు శ్రీమతి చల్లా శ్రీలతా రెడ్డి, రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ శ్రీ కె.వి.రామా రావు, జిల్లాబీజేపీ మాజీ అధ్యక్షుడు శ్రీ బొబ్బా భాగ్యారెడ్డి గారు సూర్యాపేట జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీ వంగవీటి శ్రీనివాసరావు, బీజేపీ జల్లా ఉపాధ్యక్షుడు శ్రీ మల్లెబోయిన వెంకటేష్ బాబు , బీజేపి జిల్లా కార్యదర్శి శ్రీమతి యరగాని కళావతి,బీజేపీ సీనియర్ నాయకులు నూనె సులోచన, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, బొలిశెట్టి క్రిష్ణయ్య ఎమ్మెస్ పి రాష్ట్రనాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, మీడియా ఇంచార్జ్ శ్రీ చిలుకూరి శ్రీనివాస వంగాల పిచ్చయ్య శ్రీ మురళీధర్ రెడ్డి, కొండపల్లి ఆంజనేయులు యాదా రమేష్, అక్కిరాజు యశ్వంత్, ఓరుగంటి పురుషోత్తమ్ , ఏపూరి సత్యరాజు మాదిగ, శ్రీ సుంకర లింగారెడ్డి, మండల అధ్యక్షులు శ్రీ గాధర పుల్లారావు, మైలార్ శెట్టి నాగేశ్వరావు శ్రీ పారెల్లి మహేష్ శ్రీ కటకోజు నాగేంద్ర చారి, కుడుముల శ్రీను కర్ల కమల్ యరగాని రాధాకృష్ణ, అడ్లూరి శ్రీనివాసరావు కొత్తపల్లి అంజయ్య, రవి యాదవ్ మేకల నాగరాజు , సతీష్ పిచ్చరెడ్డి, మస్తాన్ రెడ్డి వీరబాబు,పూర్ణయ్య, మునుగోటి నాగాచారి , పాతకొట్ల నాగరాజు, లంజపల్లి శ్రీను, గుడిపాటి కనకయ్య, తిపిరిశెట్టి బస్వయ్య కొండా శ్రీను శెట్టి కిరణ్ మొదలగు వారు పాల్గొన్నారు.
కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించిక పోతె పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కావున కర్ల రా జేష





మరణానికి కారణమైన పోలీసు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కుటుంబానికి అండగా గత రెండు నెలలుగా పోరాటం చేయడం జరుగుతుంది ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు.

# నేడు ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి క్యాలెండర్ ఆవిష్కరణ

- సంస్థ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధు

**నిలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 24 :**

ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ (ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి) 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఈ నెల 25వ తేదీన బషీరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఉదయం 9 గంటలకు ఆవిష్కరించనున్నట్లు ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధు తెలిపారు.శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మత్స్యకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ శ్రీ మెట్టు సాయికుమార్, గాలి వినోద్ కుమార్, జడ్జి నిమ్మ నారాయణ, హై కోర్టు న్యాయవాది పుట్ట పద్మారావు, నేషనల్ చైర్మన్ ఇందిరాక్రాంతి రాజేష్ కిరణ్, ప్రొఫెసర్ స్వామి దాస్, హై కోర్టు అడ్వైజర్ నరీన్, ప్రొఫెసర్ వెంకట్ దాస్, ప్రొఫెసర్ స్వామిదాస్, నేషనల్ ప్రధాన కార్యదర్శి బిట్ల ప్రభాకర్, ప్రొఫెసర్ నేషనల్ ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్ హాజరుకానున్నారని పేర్కొన్నారు . మానవ హక్కుల పరిరక్షణలో సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ క్యాలెండర్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, మానవ హక్కుల కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. కావున సంబంధిత వర్గాలన్నీ అధిక సంఖ్యలో పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# మున్సిపల్ ఎన్నికలకు బిఆర్ఎస్ ఇన్‌ఛార్జ్‌లు

### మున్సిపాలిటీల వారీగా సమన్వయ కర్తల నియామకం

**హైదరాబాద్,జనవరి24 నిలగిరి వార్త**

పురపాలక ఎన్నికల కోసం బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిలను నియమించింది. త్వరలో ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల జాబితాను ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ను ఒక సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం సమన్వయకర్తల ప్రధాన బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల పక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు నిరంతరం ఆయా మున్సిపాలిటీల్లో అందుబాటులో ఉంటారని చెప్పారు. ఎన్నికల్లో అత్యంత కీలకమైన అభ్యర్థుల ఎంపిక పక్రియలో ఇన్‌ఛార్జిలు కీలక పాత్ర పోషిస్తారన్న ఆయన... స్థానిక నాయకత్వంతో చర్చించి, గెలుపు గుర్రాలను గుర్తించి, నివేదికలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్ఠానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు. పార్టీ రూపొందించిన ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయం చేయడం వంటి అంశాలను పర్యవేక్షిస్తారని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల సరళి, క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదించేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# శ్రీ చిత్తరమ్మ దేవి జాతర ను ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని గాజులరామారం లోని ప్రఖ్యాతగాంచిన శ్రీ చిత్తరమ్మ దేవి జాతరలో భాగంగా ఈరోజు దేవాలయంలో గవ్వాంత పూజలు, మూలమంత్ర జపము, చండీ హోమము, పూర్ణహూతి, బలిప్రధానం మరియు ఇతర పూజలలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మరియు వారి సోదరులు కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ చిత్తరమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు కృప, కటాక్షాలు, చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ వారు కూన శ్రీశైలం గౌడ్ గారిని మరియు వారి సోదరుడు శ్రీనివాస్ గౌడ్ గారిని శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక డివిజన్ నాయకులు భక్తులు పాల్గొన్నారు.



# ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన వసంత పంచమి వేడుకలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

వసంత పంచమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గము గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ నందలి శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి సతీసమేతంగా హోమం మరియు ఉచిత అక్షరాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. వేద పండితుల ఆధ్వర్యంలో తమ తల్లిదండ్రులు చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి గారు అక్షరాభ్యాసం చేయించుకున్న ప్రతి తల్లిదండ్రులకు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వైస్ చైర్మన్ శ్రీమతి సొంటి రెడ్డి చైతన్య రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, చిన్నారులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# అత్యవసర సమయంలో మానవత్వం చాటిన యువకులు

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ 24/01/2026**

ఎలికట్ట గ్రామానికి చెందిన ఓ యువకుడికి సర్జరీ కోసం అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో యువకులు వెంటనే స్పందించి సహాయానికి ముందుకొచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే షాద్‌నగర్‌కు చెందిన రాజేష్ చారితో పాటు ఎలికట్ట గ్రామానికి చెందిన ఆర్ల మహేష్, ఇంకా మరో పది మంది యువకులు ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. యువకుల సహకారంతో సర్జరీ విజయవంతంగా పూర్తయ్యింది. దీంతో బాధితుడి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రాణాలను కాపాడిన రక్తదాతలకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన యువసత్తా లక్ష్మణ్ కుమార్కు కుటుంబ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అవసర సమయంలో ఒక్కటై నిలిచిన యువకుల సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలిచింది.



# బండి,ధర్మపురిలకు కెటిఆర్ లీగల్ నోటీసులు

### పరువు తీసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్,జనవరి24 నిలగిరి వార్త**

కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసినందుకు సంజయ్, అర్వింద్‌లకు విడివిడిగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్టు కేటీఆర్ తెలిపారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అడ్డగోలుగా మాట్లాడిన వీరు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం దురుద్దేశం పూర్వకంగా, రాజకీయాల కోసం దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు బండి సంజయ్, అర్వింద్‌లకు కేటీఆర్ తన న్యాయవాదులతో నోటీసులు పంపించారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

- పేద వృద్ధురాలి అంతక్రియలకు చేయూతనిచ్చిన
- మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులు

**మల్కాజ్‌గిరి నీగిరివార్త 24 జనవరి**

మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని మీర్జాలగూడలో నివసిస్తున్న 70 సంవత్సరాల వృద్ధురాలు యాదమ్మ అనారోగ్యంతో శుక్రవారం పరమపదించారు. ఆమెకు ఎవరు లేకపోవడంతో అంతక్రియలు నిర్వహించడానికి ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం మీర్జాలగూడ కాలనీకి చెందిన బిక్షపతి మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కుమ్మరి రాజు వృద్ధురాలి పరిస్థితిని గ్రూప్‌లో తెలియజేశారు. మానవతా దృక్పథంతో స్పందించిన గ్రూప్ సభ్యులు తమ వంతు సహకారం అందించారు. మొత్తం 19 మంది గ్రూప్ సభ్యుల సహకారంతో రూ. 10,305/–లు సేకరించి, యాదమ్మ అంతక్రియల ఖర్చుల నిమిత్తం కాలనీ వాసుడు బిక్షపతికి గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు అందజేశారు. సకాలంలో స్పందించి, పేద వృద్ధురాలి అంతక్రియలకు ఆర్థిక సహాయం అందించిన మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ సభ్యులందరికీ కాలనీ వాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# చందానగర్‌లో పార్కింగ్ లేని విజయ నర్సింగ్ హోమ్

- కాలనీ వాసులకి ఇబ్బందులకి గురి చేస్తున్న ఆసుపత్రి యాజమాన్యం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్ డివిజన్ పరిధిలోని ప్రముఖ విజయ నర్సింగ్ హోమ్ ఆసుపత్రి స్థానిక కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. రోజుకు 100 మందికి పైగా ఓపీ పేషెంట్లు ఆసుపత్రికి వస్తుండగా, సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల చుట్టుపక్కల కాలనీల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మాధవ బృందావనం అపార్ట్మెంట్స్‌తో పాటు ఫ్రెండ్స్ కాలనీ, రాజేందర్ రెడ్డి నగర్, అర్జున్ రెడ్డి కాలనీ, గిరిజ మార్వెల్స్ అపార్ట్మెంట్స్ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, ఆసుపత్రికి వచ్చే వాహనాల కారణంగా రోజూ రోడ్లపై ట్రాఫిక్ జామ్, నడిచే వారికి ప్రమాదాలు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. చికిత్స పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ఆసుపత్రి యాజమాన్యం, కనీసం పార్కింగ్ స్థలం కూడా లేకుండా ఆసుపత్రిని నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యావంతులమని చెప్పుకునే ఆసుపత్రి యాజమాన్యం ప్రజల ఇబ్బందులపై నిర్లక్ష్యం చూపడం వారి సంస్కారానికి నిదర్శనమా? అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణించే ప్రధాన రహదారిపై ఆసుపత్రికి వచ్చే వాహనాలు అడ్డంగా నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రమాదాలకు కూడా అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై జిహెచ్ఎంసి అధికారులు, మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పార్కింగ్ సదుపాయం లేకుండా నడుస్తున్న విజయ నర్సింగ్ హోమ్ ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.



# నేడే తెలంగాణ మూవీ,టీవీ,డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం

- అందరికీ ఆహ్వానం: అధ్యక్షులు రాజశేఖర్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

తెలంగాణా మూవి,టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ జనరల్ బాడీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని తెలంగాణా మూవి, టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. శనివారం తెలంగాణా మూవి,టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం(సర్వసభ్య సమావేశం) ఈ రోజు మోతినగర్ కమ్యూనిటీ హాల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరుకు జరుగుతుందని ఆయన సూచించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డిలు హాజరవుతున్నట్లు సూచించారు. అందుకు యూనియన్ కార్యవర్గ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు తమ విధిగా విచ్చేసి యూనియన్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా సమావేశంలో పలు అంశాలు చర్చిస్తామని అన్నారు. దీంతో సభ్యులందరు తప్పనిసరిగా యూనియన్ సభ్యులను ప్రతి ఒక్కరిని పేరుపేరునా ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందని అధ్యక్షులు రాజ శేఖర్,జనరల్ సెక్రెటరీ నూకరాజు లు సూచించారు.




# మియాపూర్ లో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**మియాపూర్ నీలగిరి వార్త**

తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు ఆంధ్ర ప్రదేశ్ మంత్రి నారా లోకేష్ బర్త్ డే పురస్కరించుకుని మియాపూర్ ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ దగ్గర కేక్ కట్ చేయడం బర్తే విషెస్ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సుబ్బారావు, అమర్ చంద్, సాంబశివరావు, బాలమురళి, రమేష్ , కామినేని శ్రీనివాస్ , పరమేశ్వర రావు, చిరంజీవి, రాము పెద్ద బాబు, ప్రసాద్ , నరసింహ, యావన్మంది యువకులు ఉత్సాహవంతులు పెద్దలు సుమారు వందమంది నారా లోకేష్ ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో నాయకత్వం పటిమతో ఆంధ్ర ప్రదేశ్ ని ముందుకు నడిపించాలని రానున్న కాలంలో తెలంగాణలో కూడా పార్టీ బలోపేతానికి వారు కృషి చేయాలని అందరూ ఆకాంక్షించారు.



# టి డి పి శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం టీడీపీ శ్రేణులు చందానగర్ డివిజన్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి కార్యకర్తల సంక్షేమ నిధి రథసారథి నారా లోకేష్ జన్మదిన వేడుకలు బి.వి. సుబ్బారావు, నామిని వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఒక్క పిలుపుతో ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసినటువంటి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు లోకేష్ జన్మదిన వేడుకల కార్యక్రమం ను ఒక కన్నుల పండుగ లా జరుపుకున్నారు.



# కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ దీక్షకు సంఘీభావం తెలిపిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసి లో విలీనం చేయాలన్న డిమాండ్ తో ఐదు రోజులుగా దీక్ష నిర్వహిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ మద్దతు తెలిపారు. ఈరోజు శ్రీగణేష్ గారు చేపడుతున్న దీక్షా శిబిరం వద్దకు వెళ్లిన కూన శ్రీశైలం గౌడ్ .. తన సంఘీభావని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలన్న డిమాండ్ న్యాయ సమ్మతమైనదన్నారు. కంటోన్మెంట్లో నివసిస్తున్న ప్రజలకు సకాలంలో ఇంటి అనుమతులు, తాగు నీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర కనీస మౌలిక వసతులకు పొందాలంటే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితిలో ఏర్పడ్డాయి అన్నారు, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జిహెచ్ఎంసిలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి జిహెచ్ఎంసిలో విలీనం చేయాలను డిమాండ్ చేశారు. ఒకప్పుడు నగరానికి శివారులో కంటోన్మెంటు ఉండేదని, ఇప్పుడు నగర విస్తరణతో జిహెచ్ఎంసిలో భాగమైందన్నారు. కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసి లో విలీనం చేసే వరకు జరిగే పోరాటంలో, నా సంపూర్ణ మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ కూడా అండగా ఉంటుందన్నారు.

# హఫీజ్‌పేట్ కాయిదమ్మ కుంట చెరువు వాకింగ్ ట్రాక్ త్వరలో పూర్తి

- పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఎన్నోసంవత్సరాలుగా స్థానికుల కలగా ఉన్న హఫీజ్‌పేట్ కాయిదమ్మ కుంట చెరువు సుందరీకరణ ప్రాజెక్ట్ తుది దశకు చేరుకుంది. స్థానిక శాసనసభ్యులు పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ, ఇంచార్జ్ చైతన్య , గౌతమ్ గౌడ్ ల విశేషమైన కృషి మరియు శ్రమతో ఈ ప్రాజెక్ట్ వేగంగా పూర్తవుతోంది. చెరువు పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చేందుకు విస్తృతమైన సుందరీకరణ పనులు చేపట్టారు. వాకింగ్ ట్రాక్ కాలనీవాసులు మరియు గ్రామస్తుల ఆరోగ్య, వినోద అవసరాల కోసం ఒక ఆధునిక వాకింగ్ ట్రాక్ నిర్మించబడింది. ఈ అభివృద్ధి పనులు భూగర్భ జలాల పునరుద్ధరణకు స్థానిక జీవవైవిధ్యానికి దోహదం చేస్తాయని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ తేదీ మరియు సమయ వివరాలు అతి త్వరలోనే అధికారికంగా ప్రకటించబడతాయి అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



# షాద్‌నగర్‌లో వీర్లపల్లి శంకర్‌ప్రతాప్ రెడ్డిల జన ప్రభంజన యాత్ర

- అడుగడుగున పూలవర్షం

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ 24/01/2026**

షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన ప్రభంజన యాత్ర ప్రజల హృదయాలను ఆకట్టుకుంది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిల నేతృత్వంలో సాగిన ఈ యాత్రకు అపూర్వ స్పందన లభించింది. పట్టణ వీధులన్నీ జనసంద్రంగా మారగా, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. యాత్ర సాగిన మార్గమంతా కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు అడుగడుగునా పూల అభిషేకం చేస్తూ ఘన స్వాగతం పలికారు. పూల వర్షంతో పాటు నినాదాలతో వాతావరణం మారుమోగింది. ప్రజల ఆశీర్వాదాలు, ఆదరణతో ముందుకు సాగిన ఈ జన ప్రభంజన యాత్ర కాంగ్రెస్ పార్టీకి షాద్‌నగర్‌లో ఉన్న బలమైన మద్దతును స్పష్టంగా చాటింది.



# బిజెపి నేత గణేష్ ముదిరాజ్ చొరవతో చెత్త తొలగింపు

**మియాపూర్ నీలగిరి వార్త :**

మియాపూర్ డివిజన్ పరిధిలోనీ మక్త లక్ష్మీ వెంకట నగర్ లో ప్రజలు చెట్టవేయడం తో బాగా పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తుండడం తో దోమలు, ఈగలు వ్యాప్తి చెంది కలని వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం గమనించిన బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్, స్థానికులు కలిసి మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేయగా వారు స్పందించి చెత్తను అక్కడి నుండి తరలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని ప్రజలను కోరారు. పిర్యాదు చేసిన వెంటనే స్పందించి, చెత్తను ఎక్కడ నుండి తరలించిన మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

- చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ
- జిఎంటి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు

దేవరకొండ నీలగిరి వార్త

రోడ్డుపై చిరు వ్యాపారం చేసే వారికోసం చల్లటి నీడనిచ్చే గొడుగులను పంపిణీ చేసి వారికి బాసటగా నిలవడమే లయన్స్ క్లబ్బుల ముఖ్య ఉద్దేశమని జిఎంటి కోఆర్డినేటర్ లయన్ గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం దేవరకొండ పట్టణం లోని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ, లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర, దేవరకొండ సహస్ర క్లబ్, లకు క్లబ్ కు రెండు గొడుగులను చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని ఆర్థిక కష్టాలలో ఉండి రోడ్డుపై తన కుటుంబ పోషణ కోసం నడుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ కొండపల్లి లక్ష్మారెడ్డి నల్లగొండ జీవిత బీమా ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ అంకూరి పృథ్వీ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ ఇడం రాములు ప్రధాన కార్యదర్శి, లయన్ మాకం చంద్రమౌళి,




జోన్ చైర్మన్ లయన్ వనం శ్రీనివాసులు ఎంజేఎఫ్ లయన్ గాజుల రాజేష్, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ వస్కుల సత్యనారాయణ ,లయన్ ఎం జె ఎఫ్ డాక్టర్ పి జె సామ్సన్ , లయన్ చేపూరి భీష్మాచారి, ఫాస్ట్ ప్రెసిడెంట్ చేరుపెల్లి జయలక్ష్మి, లయన్ చిలుకూరి కాశీనాథ్ ,లయన్ నారాయణ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఎల్ఐసి కార్యాలయంలో ఆర్గనైజేషన్ యూనిట్ సమావేశం





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎల్ఐసి కార్యాలయంలో శనివారం ఎల్ఐసి ఏజెంట్ల ఆర్గనైజేషన్ యూనిట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎం డి ఆర్ టి చేసిన ఏజెంట్ బి. వెంకన్న ఈ ఏడాది సైతం డబల్ ఎండిఆర్టి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా డబల్ ఎం డి ఆర్ టి సాధిస్తానని చెప్పిన బి. వెంకన్నను బ్రాంచ్ లో సీనియర్ ఏజెంట్ అయిన ఇమ్మడి భద్రయ్య డబల్ ఎం డి ఆర్ టి చేస్తానని చెప్పిన బి.వెంకన్నను ప్రోత్సహిస్తూ శాలువతో ఘనంగా సన్మానించారు. ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ శంకర్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్ లు సైతం వెంకన్నను అభినందిస్తూ సన్మానించి మంచి వ్యాపారం చేసిన ఏజెంట్లకు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డివో శంకర్ ఏజెంట్ మిత్రులు కలిసి దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్బిఎం ఎస్ .రాము చౌహాన్ , డివో శంకర్ టీం మంచి వ్యాపారం చేయాలని మోటివేషన్ స్పీచ్ ఇచ్చారు. ఈ సమావేశంలో మంచిగా వ్యాపారం చేసిన ఏజెంట్లను సన్మానం చేయడం జరిగింది. సింగిల్ ప్రీమియం లో బ్రాంచ్లో ఉన్న ఏజెంట్ ఇమ్మడి భద్రయ్యను సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ , డెవలప్మెంట్ ఆఫీసర్ శంకర్ ఏజెంట్లు మిత్రులు అందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ్య రిసోర్ సెంటర్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం అవగాహన

దేవరకొండ నీలగిరి వార్త

బాలికల విద్య బాల్యవివాహాలు హక్కులు అక్రమ రవాణా భ్రూణ హత్యలు వాటిపై గ్రామ్య సంస్థ పనిచేస్తుందని సంస్థ డైరెక్టర్ రుక్మిణి రావు అన్నారు. మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ్య రిసోర్స్ ఫర్ ఉమెన్ సిడబ్ల్యూఎస్ (చైల్డ్ వెల్ఫేర్ సర్వీసెస్) ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం పురస్కరించుకొని శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ్య డైరెక్టర్ రుక్మి రావు, మర్రిచెట్టు తండా గ్రామ సర్పంచ్ గీత జైలాల్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె జ్ఞాపికను అందించి సర్పంచును శాలువతో సన్మానించారు. సమావేశంలో బాలికల హక్కులు, బాల్యవివాహాల నివారణ, విద్య ప్రాముఖ్యత, భద్రత అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గీత జైలాల్ మాట్లాడుతూ బాలికల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిడబ్ల్యూఎస్ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళలు, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సింగిల్ ప్రీమియం లో మంచి వ్యాపారం చేసిన భద్రయ్యకు సన్మానం

- ఇమ్మడి భద్రయ్యని సన్మానించిన ఎస్బిఎమ్ డివో ఏజెంట్లు సన్మానం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ ఉన్న సింగిల్ ప్రీమియం సీనియర్ ఏజెంట్ ఇమ్మడి భద్రయ్యను శనివారం ఎల్ఐసి కార్యాలయంలో ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్, డెవలప్మెంట్ ఆఫీసర్ శంకర్ ఏజెంట్లు మిత్రులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి వ్యాపారం సాధించాలని తపన కృషి పట్టుదల అంకితభావం ఉన్నటువంటి భద్రయ్య మరింత వ్యాపారం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల వద్దకు ఎల్ఐసి ని ఎప్పటికప్పుడు కొత్త స్కీములను తెలియజేస్తూ ఎల్ఐసి అభివృద్ధికి ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారని తెలిపారు.




# డ్రైవర్ చంద్రన్న 21వ వర్ధంతి వేడుకలు



- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చంద్రన్న అభిమానులు
- చంద్రన్న సేవలను కొనియాడిన పలు పార్టీల నాయకులు
- దేవరకొండ నియోజకవర్గం చంద్రన్న చిరస్మరణీయుడు
- చంద్రన్న జ్ఞాపకార్థం అన్నదానం

దేవరకొండ నీలగిరి వార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డ్రైవర్ చంద్రన్న సూర్యచంద్రులు ఉన్నంతవరకు పలు పార్టీల నాయకులు అన్నారు. దివంగత డ్రైవర్ చంద్రన్న 21వ వర్ధంతిని పురస్కరించుకొని కోర్టు వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో పుట్టి డ్రైవర్ గా వృత్తిని కొనసాగిస్తూ అన్ని వర్గాల ప్రజల ఆదర అభిమానులు చూరగొని మన నుండి దూరమైనాడని అన్నారు. నేటికీ వారి కుటుంబం చంద్రన్న ఆశయ సాధన కోసం ప్రతి సంవత్సరం వర్ధంతిని నిర్వహిస్తూ అన్నదానాలతో పాటు పేద విద్యార్థులకు చంద్రన్న గోల్డ్ మెడల్ అందిస్తున్నారని తెలిపారు. 21 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఆయన పేరిట చేసేటువంటి కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. అనంతరం కోదండ



రామాలయంలో వందలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు హనుమంతు వెంకటేష్ గౌడ్, హనుమంతు శ్రీనివాస్ గౌడ్ , హనుమంతు రాఘవేందర్ గౌడ్, మనువడు హనుమంతు సాయి చంద్ర గౌడ్, నాయకులు వడిత్య రమేష్, సిరాజ్ ఖాన్, అంకురి దేవయ్య ,వైయస్ కరుణాకర్, మారుపాకుల సురేష్ గౌడ్, జనార్దన్ రాజు, పండ్ల శీను, నేతాల శ్రీనివాస్, పొట్ట సుగుణయ్య, తాటి కోల్ సర్పంచ్ విజయ్ ,గెలవయ్య, రాఘవాచారి, అంకూరు శీను, పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# కట్ట కొమ్ముతాండ గ్రామపంచాయతీలో తాగునీటి విద్యుత్తు సమస్య

- పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

గ్రామంలోని మౌలిక సదుపాయాలు విద్యుత్తు మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కట్టకొమ్ముతాండ సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ అన్నారు. కట్టకొమ్ము తండ గ్రామపంచాయతీలో తాగునీటి సమస్యతో పాటు విద్యుత్ సరఫరా సమస్యలపై గ్రామ ప్రజలు సమస్య పరిష్కరించాలని తెలియచేసారు. ఈ విషయాలను గ్రామ ప్రజలు సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ దృష్టికి తీసుకువచ్చారు. అట్టి సమస్యలపై సర్పంచ్ వారు వడ్డెర బస్తీ వారితో చర్చించారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహకారంతో తగిన సమయంలో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యత అని సర్పంచ్ వారు స్పష్టం చేశారు. అలాగే వేసవి కాలం వస్తుంది చేరువులకు స్నానం చేయడానికి వెళ్లకుండా చిన్న పిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# క్షయ వ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

-టీబి నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ - క్షయవ్యాధి ( టి.బి.) నిర్ధారణ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:
జనవరి 24

మునగాల:మండల పరిధిలోని రేపాల, ప్రాథమికఆరోగ్యకేంద్రం పరిధిలోని, నరసింహులగూడెం గ్రామంలో క్షయవ్యాధి (టిబి)నిర్ధారణ వైద్యశిబిరాన్ని స్థానిక సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య ప్రారంభించారు. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు.. వారికి మా యొక్క పూర్తి సహకారశీ అందిస్తామని తెలియజేశారు...క్షయ వ్యాధి లక్షణాలున్న వారి నుండి 11 మందికి కళ్లె సేకరించి లాబరేటరీ కి పంపించాము. టీబీ నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ మాట్లాడుతూ, క్షయ వ్యాధి మైకో బ్యాక్టీరియశీట్యూబర్ క్యూలోసిస్ బ్యాక్టీరియా ద్వారా సంక్రమిస్తుంది.. ఇది ఊపిరితిత్తులను తీవ్రంగా ప్రభావితం చేసే అంటువ్యాధి ఈ బ్యాక్టీరియా గాలి నీరు మొదలైన వాటిలోని వెక్టర్స్ ద్వారా వ్యాపిస్తుంది. ఇది సోకిన వ్యక్తి తుమ్మినప్పుడు దగ్గినప్పుడు తుంపర్ల ద్వారా బయటకు వచ్చి మరొక వ్యక్తికి అంటువ్యాధిగా వ్యాపిస్తుంది.. వ్యాది నిరోధక శక్తి తక్కువ ఉశీడి బలహీనంగా ఉన్న వాళ్లకు తొందరగా వ్యాపిస్తుంది. వ్యాధి యొక్క లక్షణాలు ఎడతెరిపి లేకుండావారానికి మంచి దగ్గు, ఆయాసం, చాతీ బాగంలో మంట, చలి జ్వరం, చమటలు పట్టడం, బరువు తగ్గడం ,ఆకలి మందగించడం, కల్లె లో రక్తపు చారలు రావడం వంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే ఆశ వర్కర్లకు తెలియజేసి తెమడ పరీక్ష చేయించుకోవాలని తెలిపారు..





ఈ వ్యాధి 2030 వరకు పూర్తిగా నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కొరకు ప్రతి నెల 500 రూపాయలు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈవ్యాధికి ఆరు నెలల చికిత్స తీసుకుంటే పూర్తిగా నయమవుతుంది.. మందులు వాడకుండా నిర్లక్ష్యం చేస్తే ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని మరణిస్తారు కాబట్టి దీనిపై ప్రజలకు అవగాహన కల్పించారు.. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మి, ఏ.ఎన్.ఏం.పద్మ, . గ్రామపంచాయతీకార్యదర్శి ఉదయ్ కుమార్, ల్యాబ్ టెక్నిషియన్ ఫణిందర్, ఆశా కార్యకర్తలు లక్ష్మీ,సుధా రాణి, విజయలక్ష్మి జిపి వర్కర్లు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు..

# మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీలకు ఇవ్వాలి

- ఓబిసి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్



**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని పిసిసి ఓబిసి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఇదే విషయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బలంగా లేవనెత్తారని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే జిల్లాలో కీలకమైన ప్రజాప్రతినిధి పదవులు ఒకే సామాజిక వర్గానికి దక్కిన నేపథ్యంలో, బీసీ సామాజిక వర్గాలకు తగిన న్యాయం జరగలేదని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం సూచించే సామాజిక న్యాయం, సమాన ప్రతినిధ్యం సూత్రాలకు అనుగుణంగా, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పదవిని తప్పనిసరిగా బీసీ వర్గానికి కేటాయించాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై త్వరలోనే జిల్లా మంత్రి, ఇంఛార్జీ మంత్రి, జిల్లా ఎంపీ , ముఖ్యమంత్రి , పీసీసీ అధ్యక్షులు , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర ఓబీసీ చైర్మన్, అలాగే రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజ్ లను కలిసి బీసీలకు కేటాయించాలని వినతిపత్రం అందజేయనున్నట్లు వెల్లడించారు.బీసీ సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించడం ద్వారానే కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.

# ఐద్వా 14వ జాతీయ మహాసభల సందర్భంగా జెండా ఆవిష్కరణ

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

పోరాటాల పురిటి గడ్డ అయిన తెలంగాణ రాష్ట్రం రాజధాని హైదరాబాదులో ఈనెల 25,26,27,28 తేదీలలో జరగబోయే ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు నల్గొండ జిల్లా, మల్లేపల్లి లో ఐద్వా జెండా ఆవిష్కరణ చేసిన ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి తంగిరాల సైదమ్మ. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్న ఇంకా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను రెండవ పౌరురాలుగా చూస్తున్నాయని, పోరాటాల పురిటి గడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఐద్వా మహాసభలు జరగడం గర్వకారణమని అన్నారు . సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, మహిళలు పనిచేసే చోట భద్రత కల్పించాలని,ఈ మహాసభలు హైదరాబాదులో ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరుగుతాయని తెలిపారు. ఈనెల 25 న మేధావులు ఇంటికో మహిళ ఊరుకో బండి కదిలి వచ్చి ఐద్వా భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సైదమ్మ, ఫాతిమా, మల్లికా, తిరుమల, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రన్న గోల్డ్ మెడల్ ప్రతిభా పురస్కారం

- తాటి కోలు జెడ్ పి హెచ్ ఎస్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి 50 వేల రూపాయల నగదు బహూకరణ- గోల్డ్ మెడల్ పాఠశాలకు సీల్డ్ అందజేత - పాల్గొన్న చంద్రన్న కుమారులు

**దేవరకొండ నీలగిరి వార్త**

చంద్రన్న ఆశయాలను నెరవేర్చడం కోసం నిరంతరం సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు పేద విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందించడం జరుగుతుందని చంద్రన్న ఫౌండేషన్ పేర్కొంది.దివంగత కార్మిక నాయకుడు ప్రజల మనిషి దేవరకొండ మాజీ సర్పంచ్ స్వర్గీయ హనుమంతు చంద్రన్న 21వ వర్ధంతి నీ దేవరకొండ పట్టణంలోని కోర్టు వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం దేవరకొండ మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన తాటికోలు జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి ఎండి ఫర్హాన్ కి చంద్రన్న గోల్డ్ మెడల్ ప్రతిభా పురస్కారంగా రూ,50, 000 నగదు,గోల్డ్ మెడల్, పాఠశాలకు షీల్డ్ అందించడం జరిగింది, అనంతరం చంద్రన్న కాంస్య విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించి, కోదండ రామాలయం లో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చంద్రన్న కుమారులు హనుమంతు వెంకటేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రాఘవేంద్ర గౌడ్ చంద్రన్న అభిమానులు పాల్గొన్నారు.



# ఉచిత విద్యుత్ సరే 24 గంటల విద్యుత్ సౌకర్యం ఏది

- ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి దువ్వ నవీన్

**నీలగిరి వార్త / నల్గొండ/ జనవరి 25**

నారాయణపురం : గృహ అవసరాలకి 200 యూనిట్లు ఉచిత విధ్యుత్ ఇస్తున్నారు కానీ,24 గంటల విధ్యుత్ సౌకర్యం కల్పించటం లేదని ఆమ్ ఆద్మీ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ కాంగ్రెస్ ప్రభుత్వన్ని ప్రశ్నించారు.ఈ ప్రభుత్వంలో రైతులకి కూడా సకాలంలో కరెంటు లేక చాలా ఇబ్బందికి గురివుతున్నారని పత్రిక విలేకర్ల సమావేశంలో అన్నారు.ఈ నేపథ్యంలో దువ్వ నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందరికి ప్రయోజనకారిగా లేవని ఏద్దేవ చేశారు.




# రాజేష్ హత్యపై గులాబీ గర్జన

- లాఠీల బెదిరింపులకు, కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు
- దద్దరిల్లిన కోదాడ బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల భారీ ర్యాలీ- వారి కుటుంబానికి న్యాయం చేసేంత వరకు ఉద్యమం ఆపేది లేదు
- కోదాడ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరిక

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 24**

మునగాల:కోదాడ పట్టణం రాజకీయ వేడితో ఉక్కిరిబిక్కిరైంది. దళిత యువకుడు కర్ల రాజేష్ లాక్అప్ డెత్ ఘటనను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన ప్రదర్శన పట్టణాన్ని కుదిపేసింది. వేలాదిమంది కార్యకర్తలు, నాయకులు బైకులు, కార్లు, ఇతర వాహనాల్లో తరలివచ్చి గులాబీ దండు సైన్యంలా ముందుకు సాగారు. ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఈ ఉద్యమానికి మరింత ఊపు తెచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, పోలీసుల అత్యుత్సాహాన్ని ఖండిస్తూ పట్టణమంతా నినాదాలతో మార్మోగింది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ పాలనకు ఇది గట్టి హెచ్చరికగా మారిందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని తీవ్ర స్థాయిలో ప్రసంగించారు.లి నిరసన ప్రదర్శనకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. రాజేష్ హత్య జరిగి 60 రోజులు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించకపోవడం ప్రజాస్వామ్యంలో దురదృష్టకరమని విమర్శించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలు కాంగ్రెస్ నేతలకు టూరిస్టు ప్రాంతాలుగా మారాయని, పట్టణంలో షాడో ఎమ్మెల్యేల మాఫియా రాజ్యం నడుస్తోందని మండిపడ్డారు. పోలీసుల ఆగడాలు అదుపు తప్పుతున్నాయని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పట్టణ సీఐ శివశంకర్ వ్యవహారశైలి 'కాకి చొక్కా తొడిగిన చందంగా' మారిందని విమర్శించిన ఆయన, ఇసుక, మద్యం, మట్టి మాఫియాలతో పోలీసులకు ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు గుప్పించారు.రాజేష్‌ను విచారణ పేరుతో పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అతని మృతికి చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి ప్రత్యక్ష కారణమని ఆరోపిస్తూ, ఇప్పటివరకు అతనిపై చర్యలు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్టగా పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధారాలతో సహా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని,అధికారాన్ని ఉపయోగించి బాధ్యులను వెనకేసుకొస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాజేష్ మరణంతో వృద్ధ తల్లి అనుభవిస్తున్న వేదనకు కారణమైన వారంతా తగిన సమయంలో శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు.కాంగ్రెస్ పాలనలో అధికారులకు మాత్రమే భద్రత ఉందని, సామాన్య ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందని విమర్శించారు.లి ఇకపై బీఆర్ఎస్ కార్యకర్తలపై ఏ చిన్న దాడి జరిగినా సహించబోమని స్పష్టం చేశారు. పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ప్రజలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు, దోషులపై కఠిన చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ నిరసన కోదాడ రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతకు నిదర్శనంగా నిలిచింది.లి ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా,మండల నాయకులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# చలో కోదాడకు మునగాల మండల కేంద్రం నుండి భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:,జనవరి 24**

మునగాల:కోదాడపట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ లాక్ అప్ డెత్ కి కారణమైన చిలుకూరు ఎస్సైని తక్షణమే సస్పెండ్ చేయాలని మరియు బాధ్యులైన జిల్లా పోలీస్ అధికార యంత్రాంగం సూర్యాపేట ఎస్పీ ,కోదాడ నాటి డిఎస్పి పై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసు నమోదు చేసి వారిని కూడా కేసులో నిందితులుగా చేర్చి, రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, మరియు కోదాడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పై అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ప్రోత్సాహంతో జరుగుతున్న దాడులు దౌర్జన్యకాండము నిరసిస్తూ శనివారం కోదాడ పట్టణంలోకోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపుమేరకు నిర్వహిస్తున్న చలో కోదాడ కార్యక్రమానికి మునగాల మండల కేంద్రం నుండి బైక్ ర్యాలీగా బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ మునగాల గ్రామశాఖనాయకులు కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, మండలఅధికార ప్రతినిధి ఎల్పి రామయ్య, గ్రామశాఖనాయకులు వేట శివాజీ, వల్లోజువసంత్ కుమార్, జానీ, అంజి, గంధం మహేష్, నాగబాబు, లక్ష్మయ్య గౌడ్,గురుమూర్తి, గడ్డం విజయ్ ,నవీన్, వెంకటేష్, ఇటికాల జాను, వల్లోజు నరసింహారావు,మిడిసినమెట్ల నవీన్, రాజేష్ ,ఎల్పీ వెంకన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు

**న్యూఢిల్లీ,జనవరి24 నీలగిరివార్త:**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని పరభుత్వం ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బ్జడెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు కేంద్ర బ్జడెట్ 2026-27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. సీతారామన్ వరుసగా ప్రవేశపెడుతున్న తొమ్మిదవ బ్జడెట్ ఇది. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకూ రాష్ట్రపతి బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. దీనితో పాటు వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు-2025, ది సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్-2025, రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు-2024పై సభలో చర్చ ఉంటుంది. ఈ బిల్లులను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి లేదా సెలెక్ట్ కమిటీలకు పంపనున్నారు. కాగా, గత శీతాకాల సమావేశాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ్) చట్టంపైనా పార్లమెంటులో చర్చ జరిగే అవకాశం ఉంది.

# దేవరకొండ ఆర్టీసీడిపోను సందర్శించిన నల్గొండ ఆర్ఎం కే . జాన్ రెడ్డి

- స్వాగతం పలికిన డిపో మేనేజర్ విజయ కుమారి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఆర్టీసీ డిపోను రీజినల్ మేనేజర్ కె.జాన్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ విజయకుమారి మరియు సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం డ్రైవర్స్ డే ని పురస్కరించుకొని డ్రైవర్లకు గులాబీ పూలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డిపో ఆవరణలో మొక్కను నాటారు. డ్రైవర్ లకు ఉద్దేశించి మాట్లాడుతూ.. డ్రైవర్స్ యొక్క గొప్పతనాన్ని గుర్తించి మొట్ట మొదటగా ఆర్టీసీ లోనే డ్రైవర్స్ డే జరపడం జరిగిందని అన్నారు. సంస్థ మనుగడ డ్రైవర్ పై ఆధారపడి ఉంటుందని తెలుపుతూ.. డ్రైవర్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వారి కష్టాన్ని సేవలను ఆర్టీసీ ఎల్లపుడు గుర్తించి సన్మానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, వెల్ఫేర్ బోర్డు మెంబెర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# కీర్తిశేషులు మండవ మంగమ్మ గారి అకాల మరణం బాధాకరం

- సిపిఎం పార్టీజిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ములకలపల్లి రాములు- మండవ మంగమ్మ గారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన మండవ కుటుంబసభ్యులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 24**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు మండవ చంద్రయ్య, తల్లి గారైన కీర్తిశేషులు మండవ మంగమ్మ, ఇటీవల కాలంలో మరణించారు,విషయం తెలుసుకొని,శుక్రవారం చిన్నకర్మ కార్యక్రమానికి సిపిఎం పార్టీజిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాజీ జడ్పిటిసి మాజీఎంపీపీ ములకలపల్లి రాములు, గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి, ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రంగౌడ్, మాజీసర్పంచ్ మండవ సత్యనారాయణ, మండవ కుటుంబసభ్యులు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈకార్యక్రమంలో మండవ కుటుంబసభ్యులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



# అక్రమంగా తరులుతున్న బెల్లం లారీ పట్టివేత రూ.11 లక్షల విలువైన బెల్లం, పట్టిక ను స్వాధీనం, ఒకరు అరెస్ట్.. ఒకడు పరారరు... ఇరువురు పై కేసు నమోదు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం మహారాష్ట్ర నుంచి ఏపీ కి అక్రమంగా తరలిస్తున్న బెల్లం లారీని నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ పోలీసులు దాడులు చేసే పట్టుకున్నారు.. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ సుంకరి రమేష్ వివరాలను వెల్లడించారు. శుక్రవారం రాత్రి మహారాష్ట్ర నుంచి ఆంధ్రప్రదేశ్ కు సారా తయారీ ఉపయోగించే నల్లబెల్లం తరలిస్తుండుగా కూసుమంచి మండలం లోని నాయకన్ గూడెం వద్ద దాడులు చేసే పట్టుకున్నారు. అదే సమయంలో తనీఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులకు అనుమానం కలగటంతో తారిని చేశారు. నల్లబెల్లం గా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర, షిద్ద రు జిల్లా కు చెందిన షేక్ ధసూల్ మహారాష్ట్ర, షిర్డి లాతూరు జిల్లాకు చెందిన షేక్ రసూల్ అనే లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తుండుగా... కర్ణాటక లోని బీదర్ జిల్లా, బసవకళ్యాన్ కు చెందిన వ్యాపారి సాహెబ్బాన్ పరారైయ్యాడు. ఆయన వద్ద నుంచి 21,120 కిలోల నల్లబెల్లం, 200 కేజీట పటిక, లారీ, మొబైల్ ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు రూ.11 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. లారీ విలువ సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. బెల్లం ను రెండు ఆటోలలో బెల్లం ను



దిగుమతి చేస్తున్న విషయం ను గుర్తించి నట్లు తెలిపారు. ఒకరిని అరెస్ట్ చేయగా.. మరొకరు.పరారైయ్యారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో నేలకొండపల్లి ఎస్సై శ్రీలత, ట్రైనీ ఎస్సై పృధ్వీరాజ్, సిబ్బంది శ్రీనివాస్, రామారావు, వెంకటేశ్వర్లు. బాలు,హరిష్, బలరాం, సునీత, లక్ష్మి, సంపూర్ణ, వినీత్ తదితరులు పాలుగోన్నారు.

# భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ భక్త రామదాసు అన్ని కష్టాలు పడి రామాలయాన్ని కట్టించాడు భక్తులు దేవుడు ఒక పని చేయకపోతే దేవుడు నిందిస్తారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శ్రీ వెంకటేశ్వర స్వామి చైర్మన్ కనమరల్లపూడి రమేష్, గెల జగన్మోహన్రావు సాధు రాధాకృష్ణమూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# వర్గ సామాజిక పోరాటాలే ప్రత్యామ్నాయం

- నిర్మాణాత్మక ఉద్యమాలు చేపట్టాలి.
- ఎంసిపిఐ(యు) ముగింపు శిక్షణ తరగతుల్లో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా వర్గ సామాజిక జమిలి పోరాటాలే ప్రత్యామ్నాయమని ఆ దిశలో ఉద్యమాలను నిర్మించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ఎంసిపిఐయు రాష్ట్రస్థాయి సైద్ధాంతిక రాజకీయ శిక్షణా తరగతులకు ముగింపులో భాగంగా వర్గాలు వర్గ పోరాటాలు సామాజిక న్యాయం అనే అంశంపై పార్టీ జిల్లా కార్యదర్శి ప్రసంగిస్తూ సమాజ చరిత్ర అంతా వర్గ పోరాటాల చరిత్ర అని పార్టీ కార్యకర్తలు వర్గ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని పెట్టుబడిదారీ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక కూలి వర్గాలను కూడగట్టి వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. కార్పొరేట్ శక్తులు పెట్టుబడుదారులు దోపిడిని విస్తృతం చేసి సంపదను పెంచుకుంటున్నారని వారికి అనుకూలంగా పాలకులు చట్టాలను మారుస్తున్నారని ఈ క్రమంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోయి ఎంత శ్రమించినా కనీస అవసరాలు తీరలేని పరిస్థితికి దారితీస్తుందని ఇలాంటి పరిస్థితుల్లో మార్క్సిజం చెప్పినట్లు దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గ నాయకత్వంలో శ్రామికులు ఐక్యం కాక తప్పదని అందుకు పార్టీ నాయకత్వం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కోరారు. కులం మతం ప్రాంతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజలందరికీ చెందాల్సిన సంపదను దోపిడీ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరంతర కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. వర్గ సామాజిక ఐక్యతను పెంపొందిస్తూ




వర్గ పోరాటాలను జయప్రదం కోరారు. ఈ శిక్షణ తరగతులకు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పార్టీ కార్యక్రమం నిబంధనవళి భవిష్యత్తు కర్తవ్యాలను వివరించారు. ఈ శిక్షణ తరగతులకు వివిధ జిల్లాల నాయకత్వంతో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్ కుంభం సుకన్య ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు గుండెబోయిన చంద్రయ్య తుడుం అనిల్ కుమార్ నర్ర ప్రతాప్ కర్ర రాజిరెడ్డి నీల రవీందర్ జబ్బర్ నాయక్ కంచ వెంకన్న కనకం సంధ్య గడ్డం నాగార్జున మాస్ సావిత్రి కర్ర దానయ్య మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి వివిధ జిల్లాల కార్యదర్శులు డివిజన్ మండల కార్యదర్శి మహమ్మద్ రజాసాహెబ్ సింగతి మల్లికార్జున్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సీఎం కప్ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషం

చిన్నారులుతో యువజన అధ్యక్షులు నరేష్ ఆట పాటలు

ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమంతో పాటు ఆట పాటలు కూడా ఎంతో అవసరం అని రాష్ట్రంలో సీఎం కప్ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషం అని కాంగ్రెస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ అన్నారు,మండల పరిధిలోని శాంతి నగర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల చిన్నారులతో కలసి వేముల నరేష్ ఆటలు అడినారు,ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కప్పు కార్యక్రమం వలన మళ్ళీ బాల్యం గుర్తుకు వచ్చింది అని చిన్నప్పుడు పాఠశాలలో ఖో ఖో,కబడ్డీ అటలు ఆడిన రోజులు గుర్తుకు వచ్చాయి అని అన్నారు,జీవితంలో ఎంత దూరం ప్రయాణం చేసిన ఎన్ని గమ్యలు చేరుకున్న ఎన్ని పదవులు అనుభవించిన తిరిగిరానిది బాల్యం అని అన్నారు,అలాంటి బాల్యం గుర్తులు ఇప్పుడు శాంతీనగర్ గ్రామంలో పాఠశాల విద్యార్థులతో కలసి ఆటలు ఆడటంతో మళ్ళీ బాల్యంలోకి వెళ్లినట్లు వుందని అన్నారు,క్రీడలు మానసిక,శారీరకంగా ఎంతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయి అని అన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని

- ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో.
- ఓటర్ల చైతన్య కార్యక్రమం వకృత్వ వ్యాసరచన పోటీలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఏవి కళాశాల లో ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 18 సం. ల వయసు పూర్తయిన వయోజనులు నూతన ఓటర్లుగా నమోదవడానికి కృషి చేయాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. శుక్రవారం నాడు వరంగల్ నగరంలోని ఏవీవీ జూనియర్ కళాశాల శ్రీమేధ జూనియర్ కళాశాలల్లో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ పోటీలను పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పలు కళాశాలల్లో వ్యాసరచన వకృత్వ పోటీలు నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన మరియు వకృత్వ పోటీల్లో విద్యార్థుల ఆలోచనలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సం. జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కొత్త ఓటర్లను సన్మానించడం. ఎపిక్ కార్డుల జారీ, ప్రతిజ్ఞ నిర్వహించడం ఆనవాయితీ అని అన్నారు. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను సర్టిఫికేట్లు, బహుమతులతో సన్మానించారు.



ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళ్ల ఎస్. సంజీవ, వీరన్న, ఎన్నెస్సెస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస రావు, బరుపాటి గోపి ,డాక్టర్ శ్రీధర్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ వద్దిరాజు జన్మదిన వేడుకలు

- అన్నదానలు, ప్రత్యేక పూజలతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వి ఆర్ సి యూత్ సభ్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు పురస్కరించుకొని వరంగల్ తూర్పు పోచమ్మమైదాన్ జంక్షన్ లో వి ఆర్ సి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, భారీ కేక్ కట్ చేసి సుమారు 300 మందికి పండ్లు మరియు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్, వి ఆర్ సి యూత్ సభ్యులు ఏరుకొండ వినయ్, ఎండి షారుక్ ఖాన్, సిరిమల్లె కిరణ్, నానవరపు సందీప్, రవ్వల ప్రభాకర్, చోటు, మహేష్, మురళి, నాగపురి రమేష్, అల్లపు సాయి తదితరులు పాల్గొన్నారు. భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు. బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు, వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు పురస్కరించుకొని రవిచంద్ర యూత్ వింగ్ సభ్యులు ఉదయం భద్రకాళి ఆలయంలో రవిచంద్ర గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, అనంతరం అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు వేద ఆశీర్వచనం అందించారు.






# నీ ఇంటి స్థలం కోసమే నా పోరాటం

- ఇండ్ల జాగాల కోసం అన్ని సంఘాలు కలిసి రావాలి
- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 24:**

జర్నలిస్టుల ఇంటి జాగా సాధించే వరకు తమ ఉద్యమం ఆగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సన్నాహ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యత తోనే హక్కుల సాధన సాధ్యమని అన్నారు. అవసరమైతే ఉద్యమాన్ని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జర్నలిస్టుల ఇంటి జాగాల విషయంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఇకపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టుల కుటుంబాలకు భద్రత, గౌరవం కల్పించే వరకు టిడబ్ల్యూజేఎఫ్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అదనపు సభ్యుల నియామకం చేపట్టారు. అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, జనవరి 26 ఉదయం 7:45



గంటలకు ప్రెస్ క్లబ్‌లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ జిల్లా కోశాధికారి శ్రీధర్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

# శ్రీ మేడారం సమ్మక్క జాతరలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి

- యాభై వేల మాస్కులు అందించిన సిసిఎస్ పోలీసులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వచ్చే వారంలో ప్రారంభం కానున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా విధులు నిర్వహించేందుకు తరలి వెళ్ళే పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్ర డ్రగ్స్ ఔషధ గిడ్డంగుల విభాగం సహకారంతో సేకరించిన యాభై వేల మాస్కులను సిసిఎస్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రధానంగా రోడ్డు మార్గంలో విధులు నిర్వహించే పోలీసులు తప్పని సరిగా మాస్క్ లు ధరించే విధంగా పోలీస్ అధికారులు చొరవ చూపాలని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు, బాలస్వామి, ప్రభాకర్ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్ర డ్రగ్స్ ఔషధ గిడ్డంగుల ఇంచార్జి డా. భాస్కర్ రావు ఏసీపీలు సదయ్య, జాన్ నర్సింహులు, సురేంద్ర,ప్రశాంత్ రెడ్డి, సత్యనారాయణ, సిసిఎస్, పర్వతగిరి ఇన్స్ స్పెక్టర్లు రాఘవేందర్, రాజగోపాల్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవారిని దర్శించుకున్న

- మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క,ఎంపీ బలరాం నాయక్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శనివారం శ్రీ సమ్మక్క సారక్క మేడారం జాతరలో మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం మేడారం జాతర కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రులు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు..



# వనదేవతలను దర్శించుకున్న సిపి దంపతులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులతో శనివారం మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని మొక్కులను చెల్లించుక్కున్నారు. అనంతరం ఆలయ పూజారులు సీపీ దంపతులకు సత్కరించి అమ్మవార్ల పసుపు, కుంకుమలు, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ములుగు ఎస్పీ కేకన్ తో పాటు ఇతర పోలీస్ అధికారులతో జాతర బందోబస్త్ ఏర్పాట్ల పై ముచ్చటించారు.







# మేడారం మహా జాతరకు వరంగల్ బస్ స్టేషన్ తాత్కాలిక బస్ పాయింట్

- హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరం సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



ఈనెల 25 నుండి ఫిబ్రవరి 1 వరకు ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుంది. సుమారు లక్షకు పైగా ప్రయాణికులు వరంగల్ బస్ పాయింట్ నుండి మేడారం జాతరకు ప్రయాణిస్తారని అంచనా, ఇందుకుగాను 290 బస్సులను అందుబాటులో ఉంచడం జరిగింది. పరిస్థితి బట్టి మరిన్ని బస్సులను కూడా అందుబాటులోకి వచ్చేలా ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ ఓసిటి గ్రౌండ్ సమీపంలో బస్సులను పార్కింగ్ చేసి ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులను తెప్పించడం జరుగుతుంది. వరంగల్ నుండి మేడారంకు పెద్దలకు రూ.250/- పిల్లలకు రూ.150/- గా నిర్ణయించడం జరిగింది. తెలంగాణ ప్రాంతానికి చెందిన మహిళలు, ట్రాన్స్ జెండర్లు సరియైన ధ్రువీకరణ చూపించి మహాలక్ష్మి పథకం ద్వారా ఎక్స్ ప్రెస్ బస్సుల వరకు ఉచిత ప్రయాణానికి అనుమతించడం జరుగుతుంది.4టికెట్ కౌంటర్ల ద్వారా సేవలు.మేడారం జాతరకు తరలి వెళ్లే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా ప్రత్యేకంగా క్యూలైన్లను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. నాలుగు ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేసే వాటి ద్వారా టికెట్ తీసుకున్నానంతరం పాయింట్ వద్ద ఉన్న బస్సులో ఎక్కించడం జరుగుతుంది. ఈ నాలుగు టికెట్ కౌంటర్లు 24 గంటలు పనిచేస్తాయి. జాతరకు సుమారు 800 మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వహించనున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం తో పాటు త్రాగునీరు, పబ్లిక్ టాయిలెట్స్, తగు సూచనలను, సలహాలను అందించడానికి హెల్ప్ డెస్క్, ప్రత్యేక మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేశారు.ప్రయాణికులకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాం –భూక్యా ధరంసింగ్, డిపో మేనేజర్ హన్మకొండ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయాణికుల రద్దీ అనుగుణంగా బస్సులను జరుగుతుంది. మేడారం మహాజాతరతో పాటు అగ్రహంపాడు జాతరకు కూడా వరంగల్ కూరగాయల మార్కెట్ సమీపం నుంచి ప్రత్యేక బస్సులను నడపబడతాయి.

# ఎంపీ వద్దిరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**జనవరి 24:**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి.హైదరాబాద్ నుంచి ఖమ్మం చేరుకున్న ఎంపీ రవిచంద్రకు పలువురు ప్రముఖులు,యువత, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు.పుట్టినరోజు సందర్భంగా ప్రధాన వేడుకలు జరిగే బురహాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయానికి ఎంపీ రవిచంద్ర విచ్చేయగా టపాకాయలు కాల్చుతూ, పూలవాన కురుపిస్తూ,"జై రవన్న జైజై రవన్న","వర్థిల్లాల్లి వర్థిల్లాలి వద్దిరాజు రవన్న నాయకత్వం వర్థిల్లాలి","హ్యాపీ బర్త్ డే రవన్న",""లాంగ్ లివ్ లాంగ్ లివ్ రవన్న లాంగ్ లివ్"అని నినాదాలిస్తూ యువత, కోలాటం ఆడుతూ,పాటలు పాడుతూ మహిళలు అపూర్వ స్వాగతం పలికారు.ఆ తర్వాత ఏర్పాటు చేసిన సమావేశానికి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ సమన్వయకర్తగా వ్యవహరించారు .ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు,బచ్చు విజయ్ కుమార్ తదితర ప్రముఖులు హాజరై ఎంపీ రవిచంద్రను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రముఖ వ్యాపారవేత్తలు పారా నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావు,తీగల విజయ్, పారా ఉదయ్ తదితర ప్రముఖులు ఎంపీ రవిచంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ ఆకుతోట ఆది నారాయణ, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోట రామారావు,లక్కినేని రఘు,శీలంశెట్టి వీరభద్రం, మిక్కిలినేని నరేందర్,రంగిశెట్టి కోటేశ్వరరావు, తోట రమేష్ తదితర ప్రముఖులు ఎంపీ రవిచంద్రను గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు చెప్పారు.అలాగే, కాంగ్రెస్ నాయకులు పసుపులేటి దేవేందర్,పొదిల రవికుమార్,కనిశెట్టి నర్సయ్య, పగడాల మంజుల,అడప హారిక,విప్లవ్ కుమార్, సీపీఎల్ నర్సింహారావు తదితరులు ఎంపీ రవిచంద్రను కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు .మునిసిపల్ కార్పోరేటర్స్ కర్నాటి కృష్ణ, జ్యోతిరెడ్డి, వ్యాపారవేత్తలు మెంతుల శ్రీశైలం,ఎర్రా అప్పారావు,ముత్యం ఉప్పల్ రావు,మడూరి పూర్ణ తదితర ప్రముఖులు ఎంపీ వద్దిరాజుకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలు కప్పి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జంగిలి రమణ (బీజేపీ), మరిశెట్టి వెంకటేశ్వర రావు (సీపీఐ)లు ఎంపీ రవిచంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు.ఎంపీ వద్దిరాజు చిరకాల అభిమానులు జిళ్లపల్లి ఉపేందర్,ఆలేటి వెంకటప్పయ్య, ఆకుల సురేష్ ,గాయత్రి మానసిక దివ్యాంగుల సంస్థ నిర్వాహకులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యాన పలువురు చిన్నారులు కార్యక్రమానికి హాజరై ఎంపీ రవిచంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రవి అన్న యువసేన,వద్దిరాజు రవన్న యూత్ సభ్యులు ఎంపీ రవిచంద్రను గజమాలతో సన్మానించి భారీ కేక్స్ కట్ చేయించారు.



# భారతరత్న ఠాకూర్ నాయి సేవలు చిరస్మరణీయం

- నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్- ఖమ్మంలో ఘనంగా బీహార్ మాజీ ముఖ్యమంత్రి 102వ జయంతి ఉత్సవాలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**జనవరి 24 :**

నాయి బ్రాహ్మణ సమాజ ముద్దుబిడ్డ, భారతరత్న అవార్డు గ్రహీత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ నాయి గారి సేవలు చిరస్మరణీయమైనవని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ కొనియాడారు. ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత కర్పూరి ఠాకూర్ నాయి 102వ జయంతి ఉత్సవాలు శనివారం ఖమ్మం నగరంలోని నాయి బ్రాహ్మణ కమిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ పాల్గొని కర్పూరి ఠాకూర్ నాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కర్పూరి ఠాకూర్ తన రాజకీయ జీవితాన్ని పూర్తిగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంకితం చేశారని తెలిపారు. బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, సామాజిక గౌరవం కల్పించేందుకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పేదల పాలిట నిజమైన ప్రజానాయకుడిగా కర్పూరి ఠాకూర్ నిలిచారని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని నాయి బ్రాహ్మణ సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేసి, సమాజ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ గౌరవ సలహాదారులు దోమకొండ నాగేశ్వరావు, వర్కింగ్ ప్రెసిడెంట్లు తుపాకుల కృష్ణ, శ్రీపతి రామనాథం, ప్రచార కార్యదర్శి ఇల్లందుల కనకయ్య, స్టీరింగ్ కమిటీ సభ్యుడు గరిడేపల్లి నవీన్, ఈసీ మెంబర్ మాదారపు బిక్షంతో పాటు కమిటీ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం చివర్లో కర్పూరి ఠాకూర్ నాయి ఆశయాలను కొనసాగిస్తూ, సమాజ సేవలో ముందుండాలని ప్రతిజ్ఞ చేశారు. జై నాయి జై జై నాయి. నాయి బ్రాహ్మణ ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది.



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

- మహబూబాబాద్‌లో కాంగ్రెస్ ముఖ్య నేతల సన్నాహక సమావేశంలో.
- మంత్రి పొన్నం ప్రభాకర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ హాజరయ్యారు. అలాగే మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ .భూక్య మురళి నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ , మహబాద్ డి సి సి అధ్యక్షురాలు భుక్యా ఉమా మురళి, మాజీ డీసీసీ భరత్ చంద్ర రెడ్డి తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ బలంగా పోటీ చేయాలని, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని, బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వరంగల్ డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.సమావేశంలో ఎన్నికల వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు.



# జనవరి 25 న జరిగే ఐద్వా బహిరంగ సభను మహిళ లోకం జయప్రదం చేయాలి

- రత్నమాల ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జనవరి 25 ఆదివారం మధ్యాహ్నం 1 గంటలకు బస్సు భవన్ గ్రౌండ్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ హైదరాబాద్ఆర్టీసీ క్రాస్ రోడ్ లో జరిగే గొప్ప బహిరంగ సభను మహిళా లోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరుచున్నామని శనివారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం లక్ష్మీపురం కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ వాల్ పో స్టర్ను ఆవిష్కరించడం జరిగింది. అలాగే ఏసి రెడ్డి నగర్, మల్లు స్వరాజ్యం నగర్లలో. వాల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి. ఈసంపల్లి మంజుల, అధ్యక్ష త వహించగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలగంటి రత్నమాల మాట్లాడుతూ 5వ 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని మహిళ లోకాన్ని కోరారు. మహిళా సాధికారత, మహిళా హక్కులకై నిరంతరం పోరాడే ఐద్వా మహాసభలలో మేధావులు ప్రజాస్వామ్యవాదులు, అన్ని రంగాల మహిళలు అందరూ పాల్గొనాలని, ఆశ అంగన్వాడి ఇంటి పని వారు ఒంటరి మహిళలు మున్సిపల్ కార్మికులు బీడీ కార్మికులు బిల్డింగ్ కార్మికులు అన్ని రంగాల కార్మికులకు, 26 వేల రూపాయల,సమాన వేతనాలు ఇవ్వాలని, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని విద్యా వైద్యం అందించాలని, మహిళా సాధికారతకై ప్రభుత్వాలు పాటుపడాలని, మహిళా రక్షణ కోసం, మహిళా చట్టాలు పకడ్బందీ, అనేక పోరాటాలు నిర్వహిస్తున్న, హైద్రాబాద్ బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు, ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఉదయశ్రీ, మంజుల, ఎండి సమీనా, ఎండి బేగం, సరిత, అక్షిత, చీర కవిత, లక్ష్మక్క, రాధక్క, నీలక్క తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాలలో అకాడమిక్ కౌన్సిల్ సమావేశం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అకాడమిక్ కౌన్సిల్ సమావేశం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి విద్యా మండలి సభ్యులు ప్రొఫెసర్ జగన్నాథ స్వామి, ప్రొఫెసర్ విజయ్ చందర్, ప్రొఫెసర్ సురేష్ లాల్, ప్రొఫెసర్ మల్లారెడ్డి, ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్, డాక్టర్ జ్యోతిర్మహి, ప్రొఫెసర్ నరసింహ చారి , వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ హాజరుకాగా, కళాశాలలోని వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో మొత్తం 12 ముఖ్య అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ముఖ్యంగా 202526 డిగ్రీ వార్షిక విద్యా క్యాలెండర్, 202425 డిగ్రీ కోర్సుల పరీక్షల ఫలితాలు, 202526 విద్యా సంవత్సరానికి సంబంధించిన నూతన పాఠ్య ప్రణాళికలపై విస్తృతంగా చర్చ జరిగింది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి రూపొందించిన మూల్యాంకన గ్రేడింగ్ విధానం అమలు, బోధన రంగం, పరిశోధన రంగాల్లో నూతన ప్రణాళికలు, జాతీయ నూతన విద్యా విధానం అమలుపై సభ్యులు సమీక్ష నిర్వహించారు. డిగ్రీ అడ్మిషన్లు 202425, 202526 విద్యా సంవత్సరాలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, 2020 నుంచి 2024 వరకు ఉన్న ఉన్నత విద్యా గణాంక నివేదికపై విశ్లేషణ, స్వయం అభ్యాస డిజిటల్



కోర్సుల అభివృద్ధి, పరిశోధన నూతన ఆవిష్కరణల కేంద్రం ఏర్పాటు, వివిధ పరిశ్రమలతో కళాశాల అవగాహన ఒప్పందాలు, కొత్త సర్టిఫికెట్ కోర్సుల ప్రారంభం, డిగ్రీ కోర్సులలో తెలుగు భాషా బోధన బలోపేతం వంటి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన విద్యా సంస్థగా గుర్తింపు పొందిందని, కళాశాల ఔన్నత్యాన్ని మరింత పెంపొందించేందుకు నాణ్యమైన బోధన, పరిశోధన కార్య కలాపాలు, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాల అధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఉద్యోగుల క్రీడా పోటీలు ప్రారంభం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర ఉద్యోగుల క్రీడా పోటీలను కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.క్రీడల తొలి రోజు చెస్, క్యారం పోటీలను మహిళలు, పురుషులకు వేరువేరుగా నిర్వహించినట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఏటీవీటి ప్రసాద్ వెల్లడించారు. ఈ రెండు క్రీడల్లో సెమీఫైనల్ దశ వరకు పోటీలు విజయవంతంగా నిర్వహించామని ఆయన తెలిపారు.క్రీడా పోటీలలో కళాశాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉద్యోగుల మధ్య స్నేహభావం, ఐక్యత పెంపొందించడంలో ఈ క్రీడలు కీలక పాత్ర పోషిస్తున్నాయని రెహమాన్ అభిప్రాయపడ్డారు.ఈ క్రీడా పోటీలు రానున్న రోజుల్లో కొనసాగుతాయని, వివిధ విభాగాల్లో మరిన్ని పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# 40 వ డివిజన్లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బ్రిటిష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా 40వ డివిజన్లోని ఉర్సు సిఆర్సి భవన్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహమునకు కార్పొరేటర్ మరుపల్ల రవి పూలదండ వేసి ప్రజలకు పండ్లనుపంచి పెట్టినారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి దేశభక్తి కలిగి ఉండాలని అలాంటప్పుడే మన దేశం అన్ని రంగాల్లో రాణిస్తుందన్నారు మన భారతదేశం బ్రిటిష్ పరిపాలన ఉక్కు సంకెళ్లు నుండి విముక్తి పొందుటకు దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన ముఖ్యుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 20 సంవత్సరాలు బ్రిటిష్ పాలకుల వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం వల్లే 11 మార్లు అరెస్టు అయ్యి జైలు జీవనం గడిపినారన్నారు అటువంటి పోరాట యోధుడు మనకు భౌతికంగా లేకున్నా వారి యొక్క ఆశయాలు స్ఫూర్తి కనబడుతుందన్నారు మన దేశానికి ఇతర దేశాల నుండి ప్రమాదాలు సంభవించినచో దేశ రక్షణ కొరకుప్రతి ఒక్కరు నేతాజీ స్ఫూర్తిని తీసుకోవాలని మరుపల్ల రవి అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ వార్డ్ ఆఫీసర్ ప్రవీణ్ బిల్ కలెక్టర్ రాజకుమార్ దయాకర్ టీచర్ కంచ సమత బిఆర్ఎస్



పార్టీ నాయకులు మరుపల్ల గౌతం శెట్టి మోహన్ టం టం నరసింహ చీర రమేష్ వేల్పుగొండ నర్సింగశీ గోనె మధు పాలడుగుల నరేష్ మహిళా నాయకురాలు గుళ్ళపల్లి కరుణ,గుడికందోజు అనిత, ఏనుగుల మానస, నాంపల్లి అంజలి కత్తెరపల్లి సరస్వతి, సరిత, మిర్యాల వాసుదేవ్, చిలుపూరీ ఐలయ్య,జవాన్ రమేష్ లు ఉన్నారు.

# సొసైటీ గోదాంల కొరకు స్థలాన్ని పరిశీలించిన.

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో పిఏసిఎస్ పెద్దాపురం సొసైటీ గోదాంల కొరకు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొసైటీ గోదాంల నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన పూర్తి చేసి గోదాంల నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్మిస్తున్న సోలార్ ప్లాంట్ కు సంబంధించిన భూములను అధికారులతో కలిసి పరిశీలించారు.



# మహిళా చట్టాల పై అవగాహన పెంచుకోవాలి

- మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ శ్రీపాల.
- నర్సంపేట మైనారిటీ గురుకులంలో షీ టీం అవగాహన సదస్సు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బాలికలు మహిళా చట్టాలా పౌ అవగాహన పెంచుకోవాలని నర్సంపేట మైనారిటీ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శ్రీపాలా అన్నారు.పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా చట్టాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టపరమైన హక్కులపై విద్యార్థినులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఐ స్వాతి హాజరై మాట్లా డారు. బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీం లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ద్వారా జరిగే వేధింపులు, సైబర్ నేరాలపై ఫిర్యాదు చేసే విధానాన్ని వివరించారు. అలాగే డయల్ 100, 112, షీ టీం సేవల వినియోగం గురించి వివరించి, మహిళల భద్రతకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని తెలిపారు.ప్రిన్సిపల్ శ్రీపల మాట్లాడుతూ సాంకేతికత పెరిగిన కొద్దీ ఆడవాళ్ళ పై ఆగాయిత్యాలు పెరుగుతున్నాయని అన్నారు. వాటిని నివారించేందుకు చట్టాలను కటినంగా అమలుచేయాలని తెలిపారు.కళాశాల కో ఆర్డినేటర్ కల్పనాదేవి చౌహాన్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో చదువులో




ముందుకు సాగాలని, సమస్యలను దాచుకోకుండా తెలియజేయాలని సూచించారు. షీ టీం అవగాహన సదస్సు విద్యార్థినుల్లో ధైర్యాన్ని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల కాలేజీ ఆర్డినేటర్ సంధ్య రజిత ఏఎస్ఐ బషీరుద్దిన్, ఉపాధ్యాయులు, షీ టీం సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ కోసం 24X7 పనిచేస్తాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సమాజన రక్షణ కై 24×7 పనిచేయాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు పదిహేను రోజుల పాటు నిర్వహించిన పున:శ్చరణ శిక్షణ తరగతులు శనివారం ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధి గా పాల్గోని సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన పోలీస్ కమిషనర్ సిబ్బంది నిర్వహించిన పోలీస్ పరేడ్ ను తిలకించారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడు నిరంతరం సాధన చేయడం ద్వారా విధుల్లో మరింత రాణించగలమని. పున:శ్చరణ శిక్షణ తరగతుల ద్వారా నేర్చుకున్నా అంశాలపై సిబ్బంది పట్టు సాధించాలని, ఈ శిక్షణలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులను అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ డీసీపీ దార కవిత, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ట్రైనీ ఐ. పీ. ఎస్ మనీషా నెహ్రా, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, సురేంద్ర, అంతయ్య, ఆర్. ఐ లు సతీష్, చంద్రశేఖర్, శ్రీధర్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లా కలెక్టర్‌కు విశిష్ట గౌరవం

- ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి రాష్ట్ర స్థాయి అవార్డు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వేడుకల్లో వరంగల్ జిల్లాకు మరో విశిష్ట గౌరవం దక్కింది.ఎన్నికల నిర్వహణలో వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగంలో చేసిన ఉత్తమ కృషికి గాను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించనున్నారు.కలెక్టర్ దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు ముందస్తుగా నిరంతరంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, పారదర్శకతతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టడం ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి.అలాగే, వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం విశేషంగా కృషి చేసింది.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, "జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైంది" అని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఈ అవార్డు వరంగల్ జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బందితో



నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని అధికారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# 60 వసంతాల ఏకాత్మ మానవ దర్శనం పునఃస్మరణ సదస్సులో పాల్గొన్న

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రెండు రోజుల సమావేశం ముగింపు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తరుపున రివ్యూ (వివరించిన) డాక్టర్ వన్నాల వెంకటరమణఆంధ్ర ప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ్రాంచీ మాధవ్ ఆధ్వర్యంలో విజయవాడలో ఏర్పాటు చేసిన 60 వసంతాల ఏకాత్మ మానవ దర్శన పున:స్మరణ సదస్సులో సమకాలీన పరిస్థితులు – ఏకాత్మ మానవ దర్శనం సిద్ధాంత ఆవశ్యకత అనే అంశంపై ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ. అరవై ఏళ్ల క్రితం విజయవాడ ఒక అద్భుతమైన రాజకీయ విప్లవానికి సాక్షిగా నిలిచింది.1965 జనవరిలో జరిగిన భారతీయ జనసంఘ్ 12 వ జాతీయ మహాసభలో, మహోన్నత మేధావి పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ భారతీయ ఆత్మను ప్రతిబింబించే 'ఏకాత్మ మానవతా వాదం'ను ప్రతిపాదించారు.అది కేవలం ఒక రాజకీయ సిద్ధాంతం మాత్రమే కాదు కోట్లాది మంది భారతీయుల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించిన ఒక మహత్తర సిద్ధాంతం.ఆనాడు ఇదే గడ్డపై భారత్ అగ్రరాజ్యంగా ఎదగాలని, ఆర్టికల్ 370 రద్దు కావాలని తీర్మానాలు గళమెత్తాయి. అప్పుడు వేసిన పునాది ఇప్పుడు వికసిత భారత్ దిశగా పయనిస్తుంది.ఆనాటి దూరదృష్టి, నేటి ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో సుసాధ్యమైన నవ భారతాన్ని ఆవిష్కరిస్తోంది. అప్పుడే వేసిన పునాది నేటి ప్రగతికి దారితీసింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో, 60 ఏళ్ల చారిత్రక మైలురాయిని పురస్కరించుకొని, అదే విజయవాడలో ఏకాత్మ మానవ దర్శనం పై ఈ జాతీయ సదస్సు జరుగుతుంది అని వక్తలు అన్నారు.ఈ కార్యమానికి ముఖ్య




అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , అర్జున్ రామ్ మేఘవాల్ గారు, జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) బి.ఎల్. సంతోష్ ,పార్ల మెంట్ సభ్యురాలు పురంధేశ్వరి , రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ , శాసనసభ్యులు పార్థసారథి రెడ్డి , విష్ణు కోమరాజు , మురళీధర్ రావు , రామ్ మాధవ్ , సతీష్ రెడ్డి గారు (ఐ=ఐూ ఛైర్మన్) మరియు రాష్ట్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యుల ఫోన్లనే ట్యాప్ చేయించిన ఘనుడు కెటిఆర్

కవిత విమర్శలకు సమాధానం చెప్పాలి: మంత్రి సీతక్క

మహబూబాబాద్,జనవరి24 నీలగిరి వార్త

సొంత చెల్లెనే మోసం చేసిన వ్యక్తి కేటీఆర్ అని మంత్రి సీతక్క విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు పోయి సిగ్గు లేకుండా మాట్లాడొద్దని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంటి అల్లుడు ఫోన్నే ట్యాపింగ్ చేశారని కేసీఆర్ బిడ్డా కవిత ఆరోపిస్తుంది.. బీఆర్ఎస్ నేతలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం సీతక్క మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల గోసను అర్థం చేసుకొని సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 24 గంటలోనే మహిళలకు ఫ్రీబస్ ఏర్పాటు చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం తప్పా బీఆర్ఎస్ నాయకులకు ఇంకో పని లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని చురకలంటించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు దోచుకుందని ఆరోపించారు. పదేండ్లలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు పదువులు శాశ్వతం కాదు.. పనులు శ్వాశతమన్నారు. మేడారంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సమ్మక్క సారక్క తల్లులు చూసుకుంటారని అన్నారు.

# సనుగుల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం

**- ప్రధానోపాధ్యాయులు కట్కుకూరి ముఖేష్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలోజాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు మహిళా ఔనత్యం గురించి, స్త్రీ గొప్పతనం గురించి బాలికల కర్తవ్యం గురించి తెలుసుకోవాలని ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి అన్నారు బాలికల హక్కులు, విద్య ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై సమాజంలో అవగాహన పెంపొందించడం ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యమని బాలికల సాధికారతే దేశ అభివృద్ధి అనే భావనను ప్రజల్లో నాటేందుకు ప్రత్యేకంగా అంకితమైందనిబాలికలకు సమాన అవకాశాలు కల్పించడం, బాల్యవివాహాలు, లింగ వివక్ష వంటి దుష్ప్రవర్తనలను నిర్మూలించడం ప్రతి పౌరుడి బాధ్యత చదువు, ఆరోగ్యం రక్షణ రంగాల్లో బాలికలకు మద్దతు అందిస్తేనే సమాజం నిజమైన ప్రగతిని సాధించగలదు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ బాలికల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని, వారికి గౌరవం, భద్రత కల్పించాలని పిలుపునిస్తున్నాము ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మ, నవ్య,మాదవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# నాగాయపల్లి సర్పంచ్ అభ్యర్థి గోపు మధుకు పరామర్శ

**- నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగయపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన గోపు మధును బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు ఇటీవల నాగయ్య పల్లి లో ఒక గొడవలో గోపు మధు జైలుకు వెళ్లి వచ్చిన విషయం తెలుసుకున్న చల్మెడ గారు స్వయంగా వారింటికి వెళ్లి పరిస్థితి గురించి ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు. వారి వెంట సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, రామతీర్థపు రాజు, మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు కటకం మల్లేశం, తంపుల సుమన్, మాజీ కౌన్సిలర్లు గోలి మహేష్, నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, బండారు వేణు, పోత్తూరు రాజు, కోరే ప్రశాంత్, రాజు, సుంకరి వంశీ, ఆయిల్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబానికి గల్ఫ్ కార్మికుల ఆర్థిక చేయూత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి గ్రామానికి చెందిన పోచంపల్లి అనిల్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, దిక్కుతోచని స్థితిలో ఉన్న అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి గల్ఫ్ కార్మికులు ఉదారత చాటుకున్నారు దుబాయ్‌లో ఉపాధి పొందుతున్న బండారి మధు (రూ. 5,000/-), పండగ సాయి చందు (రూ. 5,000/-), మచ్చ హరీష్ (రూ. 5,000/-) మరియు మరవేణి కిషన్ (రూ. 2,500/-) తమ వంతు సాయంగా మొత్తం రూ. 17,500/- ఆర్థిక సహాయాన్ని పంపించగా శనివారం గ్రామ ప్రజాప్రతినిధి బండారి శ్రీనివాస్ అనిల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇంటి పెద్దను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న అనిల్ భార్య, ముగ్గురు పిల్లల పోషణకు ఈ సాయం కొంత మేర ఆసరాగా నిలిచింది. కష్టాల్లో ఉన్న తమ గ్రామస్తుడి కుటుంబం కోసం స్పందించి, మానవత్వాన్ని చాటుకున్న ఈ దాతలను గ్రామ ప్రజలు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు.



# కామారెడ్డి అభివృద్ధియే నా ధ్యేయం

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

రూ. 65.80 కోట్లతో అమృత్ 2.0 పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపనకామారెడ్డి పట్టణ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.కామారెడ్డి పట్టణంలో అమృత్ 2.0 (అమృత్ 2.0) పథకం కింద రూ. 65 కోట్ల 80 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు.

తాగునీటి సౌకర్యం కోసం భారీ కేటాయింపులుపట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా తాగు నీటి సరఫరాను మెరుగుపరిచేందుకు నాలుగు నూతన భారీ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఇస్లాంపుర కాలనీ: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.02 కోట్లు)లిటిల్ స్కాలర్ స్కూల్ ప్రాంతం: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.03 కోట్లు)గ్రీన్ సిటీ కాలనీ: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.02 కోట్లు) డ్రైవర్స్ కాలనీ: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.02 కోట్లు)వీటితో పాటు పట్టణంలోని వికాస్ నగర్ మరియు లింగాపూర్ వార్డులలో సిసి రోడ్ల నిర్మాణ పనులను కూడా ఆయన ప్రారంభించారు.

అభివృద్ధే చరిత్రలో నిలుస్తుంది: షబ్బీర్ అలీ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి.. మను షులు కూడా శాశ్వతం కాదు. కానీ మనం చేసే అభివృద్ధి పనులు మాత్రమే కలకాలం నిలిచిపోతాయి. ప్రజల అవసరాలను గుర్తించి పని చేసినప్పుడే మన పేరు చరిత్ర పుటల్లో నిలుస్తుంది.రాజకీయం అనేది నీతిగా, నిజాయితీగా ఉండాలని, ప్రజల గుండెల్లో చోటు సంపాదించు కోవడమే అసలైన విజయమని ఆయన పేర్కొన్నారు.నేను ఎప్పుడూ కుల మత రాజకీయాలకు దూరంగా ఉంటాను. అభివృద్ధి విషయంలో వివక్షకు తావు లేదు. అందరికీ సమానమైన ఫలాలు అందాలన్నదే నా ఆకాంక్ష" అని స్పష్టం చేశారు.

అభివృద్ధే నా గుర్తింపు: కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, కేవలం మాటలతో కాకుండా పనులతోనే ప్రజల మెప్పు పొందుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**- అంగరంగ వైభవంగా జరిగిన సామూహిక అక్షరాభ్యాస వేడుకలు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వేములవాడ లో సరస్వతీ మాత పుట్టినరోజు అయిన వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వచ్చిన భక్తులతో పాఠశాలలోని సరస్వతి మాత ఆలయ ప్రాంగణం జాతరను తలపించింది. దాదాపుగా 50 మంది చిన్నారులు అక్షరాభ్యాసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణోత్తములు పూర్వ విద్యార్థి చిరంజీవి బూరుగడ్డ శ్రీనందన్ ఆధ్వర్యంలో సరస్వతి మాత జ్ఞాన యజ్ఞం నిర్వహించడం జరిగింది. అలాగే విశ్రాంత సంస్కృతం మాతాజీ శ్రీమతి రమాదేవి మాతాజీ, ఉప్పుల విజయశ్రీ మాతాజీ మరియు శ్రీమతి బుడెంగారి శారదా మాతాజీ ల ద్వారా చిన్నారులకు అక్షరాభ్యాస స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు ప్రదర్శించిన విద్యావిషయక ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. వేడుకలను ఉద్దేశించి పాఠశాల సమితి కార్యదర్శి శ్రీ గర్షకుర్తి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యా భారతి ఆధ్వర్యంలో నడుస్తున్న అన్ని శిశుమందిరాలలో సరస్వతీ మాత పుట్టినరోజు అయిన వసంత పంచమిని ఘనంగా నిర్వహిస్తారని, ఈ రోజున చిన్నారులకు అక్షరాభ్యాస సంస్కారం చేయించడం అనేది ఎంతో విశిష్టమైనదని, ప్రతి సంవత్సరం ఈ వసంత పంచమి రోజున సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం శిశుశిశు మందిర్ లో ఘనంగా నిర్వహిస్తామని,సరస్వతి శిశు మందిరాలంటేనే సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టింది పేరని, అలాంటి సరస్వతి శిశు మందిర్ లో సరస్వతి మాత ఆలయ ప్రాంగణంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన తల్లిదండ్రులు ధన్యులని తెలుపుతూ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన తల్లిదండ్రులుకు కృతజ్ఞతలు తెలియజేశారు.కాగా ఈ వేడుకల్లో పాఠశాల సమితి , కమిటీ సభ్యులు, చిన్నారుల తల్లిదండ్రులు, ఆచార్యులు, మాతాజీలు, పూర్వ ఆచార్యులు, పూర్వమాతాజీలు, విద్యార్థినీ ,విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు మ్యాన రాంప్రసాద్ తెలిపారు.



# ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారుల సామాజిక బాధ్యత

**- రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమే**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్- జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆద్వర్యంలో వేములవాడలో అరైవ్.. అలైవ్.. అలెర్ట్, రన్ ఫర్ రోడ్ సేఫ్టీ కార్యక్రమం**
**- 2కే వాకథాన్, ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారుల సామాజిక బాధ్యత అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆద్వర్యంలో వేములవాడ పట్టణంలో అరైవ్.. అలైవ్.. అలెర్ట్, రన్ ఫర్ రోడ్ సేఫ్టీ 2కే వాకథాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ పాటించడం పై విద్యార్థులు డ్యాన్స్ ప్రదర్శన ఆకట్టుకున్నది. డ్రంక్ అండ్ డ్రైవ్.. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడంతో జరిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శన ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసింది. 2కే వాకథాన్ ను ప్రభుత్వ విప్, చొప్పదండి ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ జెండా ప్రారంభించారు. వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తా నుంచి కోర్ట్ కాంప్లెక్స్ వద్ద ఉన్న మైదానం వరకు ముఖ్య అతిథులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు ర్యాలీగా తరలివెళ్లారు




# లిటిల్ స్కాలర్ స్కూల్ లో రేడియో హౌస్‌ను సందర్శించిన షబ్బీర్ అలీ






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని లిటిల్ స్కాలర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన రేడియో హౌస్‌ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా రేడియో హౌస్‌లోని విద్యార్థులు నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పాల్గొని, విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు.ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మాట్లాడే నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఇలాంటి రేడియో హౌస్ కార్యక్రమాలు ఎంతో కీలకమని మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. పుస్తకాల చదువుతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా అవసరమని, చిన్న వయసులోనే మీడియా పరిజ్ఞానం అలవర్చుకోవడం భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

లిటిల్ స్కాలర్ స్కూల్‌లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం యాజమాన్యం, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు.ఈ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో కష్టపడి చదవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. చివరిగా విద్యార్థులను ఆయన ఆత్మీయంగా అభినందించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# పంచాయతీలు, పైరవీలు లక్ష్యంగా లొంగిపోయిన మావోయిస్ట్ కోసం ఏర్పాట్లు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

రెండు నెలల క్రితం లొంగిపోయిన కోల్ బెల్ట్ మావోయిస్ట్ కోసం కోల్ బెల్ట్ ప్రాంతంలో ఓ చోట సర్వం సిద్ధం చేస్తున్నారు మావోయిస్ట్ పాతాల బోధకులు అంటూ పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ ప్రముఖ మాజీ మావోయిస్ట్ పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలతో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలని కార్మికులు, మానవత్వం ఉన్న మనుషులు కోరుకోవటం అనేక సందర్భాల్లో స్పష్టంగా కనిపిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవతో నగదు, పునరావాసం స్వయం ఉపాధి అవకాశాలతో మావోయిస్టుల లొంగుబాటుకు పెద్దపీట వేయడం కనిపిస్తుంది. మావోయిస్టులు లొంగిపోయే వరకు ముందు ఎక్కడ ఎన్కౌంటర్ జరిగినా మెయిన్ స్ట్రీమ్ మీడియాలో తెరమీదికి వారి పేరు వచ్చిన సందర్భంలో జనజీవన స్రవంతిలోకి వస్తే బాగుండు అని ఆశించిన సామాన్య వ్యక్తులు అత్యధికులు లేకపోలేదు. ఇటీవల కాలంలో మావోయిస్టుల లొంగుబాటు నేపథ్యంలో కొందరు లొంగిపోతున్న వారి పేర్లతో మంచిర్యాల జిల్లాలో డబ్బు వసూళ్లు చేసినట్లు లొంగిపోయిన సదురు మావోయిస్ట్ కోసం ఓ క్వార్టర్ కావాలని అవసరమైన భవిష్యత్ రాజకీయాల సరంజామాతో కొందరు ఇప్పటికే కార్మిక సంఘాల నాయకులతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. విప్లవ ఉద్యమాల పేరుతో వ్యవస్థీకృత నేరాలతో కోట్ల రూపాయల వెనకవేసుకున్న సో కాల్డ్ వ్యక్తులు తమ రాజకీయ ఆధిపత్యం కోసం మరోమారు గతంలో మోసపోయిన మావోయిస్ట్ కు బరోసా ఇస్తూ భద్రత కల్పించడం జరుగుతుందని హామీలు ఇస్తున్నట్లు తెలిపారు. పూర్వం ఉన్న పరిస్థితుల కారణంగా సమసమాజం అంటూ అడవి బాట పట్టిన కమిట్మెంట్ ఉన్న మావోయిస్టులు మొదలు లొంగిపోయి సామాన్య జీవితం గడిపేందుకు తిరిగి వచ్చిన వారిని లక్ష్యంగా చేసుకొని కాలం వెళ్లదీస్తున్న ఆర్థిక నేరగాళ్ల ఆటలకు మంచిర్యాల జిల్లా పోలీస్ చెక్ పెడుతుందో లేక పోస్టింగ్స్ కోసం అంకితం అవుతుందో వేచి చూడాలి.




# ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయిపు ఇవ్వాలి

## - డిటిఎఫ్ క్యాలెండర్ డైరీ ని రాష్ట్ర అడిట్ సభ్యులు బూర సదానందం ఆవిష్కరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నూకలమర్రి గ్రామంలో మధ్యాహ్నం భోజనవిరామ సమయం లో డిటిఎఫ్ క్యాలెండర్ మరియు డైరీ ని రాష్ట్ర అడిట్ సభ్యులు బూర సదానందం ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2011 కు ముందు నియామకం ఐన ఉపాధ్యాయలకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి అని అయన డిమాండ్ చేశారు అంతే కాకుండా పెండింగ్ డిఏ లను వెంటనే విడుదల చేయాలి అని అలాగే ఉపాధ్యాయల పెండింగ్ సమస్య లు వెంటనే పరిష్కారం చేయాలి అని అయన డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం చక్రపాణి నాయకులు దశరథం. పర్శరాములు. విష్ణుప్రసాద్. శ్రీనివాస్. రజిత. మొదలగు వారు పాలుగోన్నారు.



# మావోయిస్ట్ బబ్బెర రవి మాతృమూర్తి లక్ష్మీ కన్నుమూత

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



మావోయిస్ట్ బబ్బెర రవి మాతృమూర్తి లక్ష్మి శుక్రవారం రాత్రి అనారోగ్యంతో కన్నుమూసారు. కుటుంబంలో అందరికంటే చివరి సంతానం అయిన రవిని బాగా చదివిస్తే ప్రభుత్వ కొలువు సాధిస్తాడని ఆశలతో కుటుంబ సభ్యులు కలలుగన్నారు. రెండు దశాబ్దాల క్రితం మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం ఊరు మందమర్రి గ్రామానికి చెందిన బబ్బెర రవి ఉద్యమం బాట పట్టారు. దశాబ్ద కాలంగా రవి లొంగుబాటు కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ స్థాయి అధికారుల నుండి మొదలు బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, మందమర్రి పట్టణ పోలీసుల వరకు రవి కుటుంబ సభ్యులను కలిసి అనేకసార్లు బరోసా కల్పించిన రవి నుండి స్పందన రాలేదు. రవి తల్లి లక్ష్మి కొన్ని నెలలుగా మంచం పట్టి కొడక లొంగిపో అంటూ వేడుకుంది. తనకు తలకొరివి పెట్టేందుకు అయిన ఇంటికి వస్తావా బిడ్డ అంటూ మంచం పట్టిన ముసలి తల్లి రోదించారు. తీవ్ర అనారోగ్యంతో శుక్రవారం రాత్రి లక్ష్మి తుదిశ్వాస విడిచారు. శనివారం మధ్యాహ్నం లక్ష్మి దహన సంస్కారాలను కుమారుడు వెంకటి, ఇతర కుటుంబ సభ్యులు, గ్రామస్థుల నడుమ గ్రామంలోని వాగు వద్ద నిర్వహించారు.




# వట్టెంల గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామం లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలలో గ్రామసర్పంచ్ రంగు వెంకటేష్ గౌడ్ ఉపసర్పంచ్ ఏం రెడ్డి కొండల్ రెడ్డి, డైరీ చైర్మన్ ఏమి రెడ్డి తిరుపతిరెడ్డి, మండల పశు వైద్యధికారి డాక్టర్ దీప్తి రెడ్డి మండలపశు వైద్య సిబ్బంది మాధవి, రమేష్ , గోపాలమిత్ర సుప్రవైసర్ రాములు, గోపాలమిత్రలు శ్రీనివాస్, మహేష్, మరియు పాడి రైతులు పాల్గొన్నారు పశువులకు చికిత్స నిర్వహించి మందులు అందించారు దూడలకు నట్టల మందు తాగించారు ఇచట రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 24గంటల పాటు సూర్యనమస్కారాలు - యోగ సాధకులు మద్ది శంకర్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి:**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు 24 గంటల పాటు సూర్యనమస్కారాలతో యోగ కార్యక్రమం చేపట్టారు యోగ సాధకులు మద్ది శంకర్. రథసప్తమి సందర్భంగా 24 గంటల పాటు మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో సూర్యనమస్కారాలతో పొందే ప్రయోజనాలను తెలియజేయాలని తన వంతుగా 24గంటల పాటు సాహసోపేతమైన యజ్ఞం చేస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం పండితులు అర్చకులు అనంతచార్యులు సూర్య నమస్కార మంత్రాలతో మొదలైన కార్యక్రమంలో యోగ సాధకులు మద్ది శంకర్ ఆసనాలు వేయడం ప్రారంభించారు. గడిచిన రెండు సంవత్సరాలుగా శంకర్ పలు యోగ కార్యక్రమాలు నిర్వహించడం కనిపిస్తుంది. ఈ సందర్భంగా అర్చకులు అనంత చార్యులు మాట్లాడుతూ యోగ చరిత్ర వేల సంవత్సరాల నాటిదని సింధులోయ నాగరికతలో మొదలై, వేద కాలంలో ప్రస్తావించబడి, ఉపనిషత్తులతో వికసించి, పతంజలి యోగ సూత్రాలతో శాస్త్రీయ రూపం పొంది, ఆధునిక యుగంలో ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిందని అన్నారు. యోగ కేవలం వ్యాయామం కాకుండా, శరీరం, మనస్సు, ఆత్మల సమన్వయం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, మోక్షం సాధించే ఒక ఆధ్యాత్మిక సాధన మార్గం అని అన్నారు. ఎంతో మంది ఋషులు, గురువులు మనకు అందించిన గొప్ప విద్య యోగ అని అన్నారు. ప్రజల ప్రోత్సాహంతో ప్రత్యక్ష దైవమైన, సమస్త జీవకోటికి ప్రాణవాయువు, సృష్టికి మూలమైన ఆ సూర్యభగవానుడి ఆశీస్సులతో 108 రోజులు 108 సూర్య నమస్కారాలు మద్ది శంకర్ చేయడం జరిగిందని అన్నారు. ఒక గంటలో 180 సూర్యనమస్కారాలు చేసి ఇంటర్నేషనల్ యోగ బుక్ ఆఫ్ రికార్డ్ లో శంకర్ స్థానం సంపాదించడం గొప్ప విషయం మాత్రమే కాకుండా ఆదర్శ ప్రాయం అని అన్నారు. ఈ సందర్భంగా



మద్ది శంకర్ మాట్లాడుతూ మనిషి జీవితంలో ఎంతో అద్భుతమైన, ఆనందమైన సంబంధ బాంధవ్యాలు కలిగి ఉండటంతో పాటు శరీరం, మనసు యోగ సాధన మార్గంలో బలంగా తయారవుతుందని తనలో తాను ఎంతో ప్రశాంతంగా ఉండటం ప్రత్యక్షంగా అనుభూతి చెందటం జరిగిందని అన్నారు. కొందరితో మదలై అందరితో ఈ కార్యక్రమం మహా యజ్ఞంల ముందుకు సాగుతుందని ప్రజలు భాగస్వామ్యం కావడం శుభపరిణామం అని అన్నారు. ఆదివారం ఉదయం ముగింపు కార్యక్రమంలో ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ చేతుల మీదుగా ఇంటర్నేషనల్ యోగ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో వచ్చిన షీల్డ్, మెడల్, సర్టిఫికెట్ కూడా అందుకునే కార్యక్రమం ఉంటుందని శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగ బృందం సబ్యులు శ్రీలత, రాజమణి, కృష్ణవేణి, రమాదేవి, హరిణి, గురువులు ముల్కల శంకర్, కొంపెల్లి రమేష్, బర్ల సదానందం, రాజకీయ ప్రముఖులు, నాయకులు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# బ్యాంక్ చెక్ బుక్ దొరికితే ఇవ్వాలని విజ్ఞప్తి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి పట్టణానికి చెందిన అడబోత్తుల అశోక్, తండ్రి మల్లయ్య తన బ్యాంక్ ఖాతా చెక్ బుక్ చేజార్చుకున్నారు. ఊరు మందమర్రి గ్రామంలో నివాసం ఉంటున్న అశోక్ స్థానిక ఓల్డ్ బస్టాండ్ ప్రాంతంలో తన వ్యక్తిగత పనుల కోసం ఇటీవల ద్విచక్ర వాహనం పై వెళుతున్న సమయంలో చెక్ బుక్ పోయినట్లు తెలిపారు. స్థానిక కళ్యాణ్ ఖని స్టేట్ బ్యాంక్లో ఖాతా గల అకౌంటుకి సంబందించిన చెక్ బుక్ (చెక్ నెంబర్ 933946 నుండి 934045 వరకు) పోయినట్లు ఎవరికైనా దొరికితే తెచ్చి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చెక్ బుక్ లోని చెక్కులు ఎవరైనా వాడినచో చట్టపరమైన చర్యలకు గురవుతారని తెలిపారు. బుక్ దొరికితే ఈ నెంబర్ 9502242548కి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు అశోక్.



# నేర నిరోధానికి సిసి కెమెరాలు రక్షణ కవచాలు

## - ఏ ఎస్ పి చైతన్య రెడ్డి..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి:: నీలగిరి వార్త:**

దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబర్పేట్ గ్రామంలో 18 నూతన సిసి కెమెరాలను ప్రారంభించిన ఏఎస్పీ.ప్రజా భద్రతలో గ్రామస్తుల భాగస్వామ్యం అభినందనీయం.ప్రజల రక్షణకు పోలీసుల ఆధునిక చర్యలు.. నేర నియంత్రణలో సిసి కెమెరాలదే కీలక పాత్ర..కామారెడ్డి ఏఎస్పి బి.చైతన్య రెడ్డి. ప్రజా భద్రత మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కామారెడ్డి ఏఎస్పీ బి.చైతన్య రెడ్డి తెలిపారు.దోమకొండ మండలం అంబర్పేట్ గ్రామంలో, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కింద ఏర్పాటు చేసిన 18 నూతన సీసీ కెమెరాలను ఏఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ బి.చైతన్య రెడ్డి మాట్లాడుతూ: నేరాలను ముందుగానే అరికట్టడానికి సిసి కెమెరాలు ఒక ప్రభావవంతమైన సాధనమని, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ మరియు వాహనాల దొంగతనాల నివారణలో ఇవి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ప్రజా భద్రత కోసం గ్రామస్తుల సహకారంతో ఇలాంటి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం స్ఫూర్తిదాయకమని ఏఎస్పి అభినందించారు. ఏదైనా నేరం జరిగినప్పుడు సిసి కెమెరా ఫుటేజీ ద్వారా నిందితులను సులభంగా మరియు త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అంబర్పేట్ గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోందని, ప్రతి గ్రామంలోనూ ఇలాంటి సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నేర నిరోధంలో పోలీసు యంత్రాంగానికి తోడ్పాటు అందించాలని ఏఎస్పి కోరారు.ఈ కార్యక్రమంలో భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, దోమకొండ ఎస్సై ప్రభాకర్, ఎంపీడీఓ, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,12 మంది వార్డ్ మెంబర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కామారెడ్డి సివిల్ సప్లయ్స్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి సివిల్ సప్లయ్స్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు కలకలం రేపాయి. ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తున్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్‌కు చేరుకున్న ఏసీబీ అధికారులు సాధారణ వ్యక్తుల మాదిరిగా కలెక్టరేట్ మొత్తం తిరిగి గంట తర్వాత సివిల్ సప్లయ్స్ కార్యాలయంలోకి వెళ్లి సిబ్బంది ఫోన్లు తీసుకుని సోదాలు ప్రారంభించినట్టుగా సమాచారం.కార్యాలయ సిబ్బంది ఏ ఏ విధులు నిర్వర్తిస్తారనే వివరాలు తీసుకుని కార్యాలయంలోని రికార్డులు తనిఖీలు చేపట్టారు. ఆకస్మికంగా నిర్వహించిన ఏసీబీ సోదాల్లో సీఎంఆర్ ధాన్యం విషయంలో ప్రభుత్వానికి బకాయి పడిన రైస్ మిల్లర్ల వివరాలు సేకరించినట్లుగా తెలుస్తోంది.




# అమ్మల ఆశీర్వాదం ఉంటే అన్ని ఉన్నట్లే - పిల్లి రవి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి:**

కోరిన కోరికలు తీర్చే వన దేవతలు సమ్మక్క సారక్కలకు తమ కోరికలు నెరవేరితే భక్తులు నిలువెత్తు బంగారం (బెల్లం), మేకతో అమ్మవారిని కొలుచుకోవడం తెలంగాణలో ఆనవాయితీగా వస్తుందని అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మార్కెట్ ప్రాంతంలో పిల్లి రవి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్నట్లు తెలిపారు. పిల్లి రవి తండ్రి పిల్లి మల్లయ్య, పిల్లి రవి కూతురు శ్రీ నిత్యాల నిలువెత్తు బంగారాన్ని తులాభారం వేసి, అనంతరం పట్టణంలోని ఆయన నివాసంలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పిల్లి రవి మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే వన దేవతలు సమ్మక్క సారక్క దేవతల కృప కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని కోరారు. ప్రజల ఆశీస్సులు, అమ్మవార్ల కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ తమపై, తమ కుటుంబం పై ఉండాలన్నారు. శనివారం ఉదయం మేడారం వెళ్ళి దేవతల దర్శనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి రవి కుటుంబ సభ్యులు, మిత్రులు, రవి అభిమానులు పాల్గొన్నారు.



# అందరి బాగోతాలను బయటపెడతాం

- ఫోరెన్సిక్ ఆడిట్‌తో సిద్దిపేట, సిరిసిల్లల్లో అక్రమాల గుర్తింపు
- త్వరలో 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్-
- ధరణి పోర్టల్ లొసుగుల వల్లే రిజిస్ట్రేషన్‌లలో అక్రమాలు
- జిల్లాల్లోని 35 మండలాల్లో 48 మందిపై క్రిమినల్ కేసులు
- ధరణి పోర్టల్ అక్రమాలపై ఉన్నతస్థాయి కమిటీ నివేదిక
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జనవరి24 నీలగిరి వార్త :**

ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను కొల్లగొట్టినవారిని, రిజిస్ట్రేషన్‌ల చలానా సొమ్మును కాజేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వ భూములను కాజేశారని, దీనిపై సిద్ధిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాధమిక నివేదికలో స్పష్టమైందని ఆయన తెలిపారు.ఈ ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని ప్రకటించారు. శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడిన సంఘటనలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. విచారణలో ఎదురైన అంశాలు,ఎవరి పాత్ర ఎంత? తెరవెనుక ఎవరైనా ఉన్నారా? రెవెన్యూ అధికారుల పాత్ర ఏమైనా ఉందా? వంటి అంశాలపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కమిటీ ప్రాధమిక నివేదికను పరిశీలించి మరికొన్ని సలహాలు సూచనలు చేస్తూ మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని సూచించారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటినుంచి 35వేల లావాదేవీలు జరిగాయని ఇందులో ప్రాధమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించడం జరిగిందని అయితే విచారణ తర్వాత 1109 డాక్యుమెంట్లకు సంబంధించి సుమారు నాలుగు కోట్ల రూపాయిలు ప్రభుత్వానికి చెల్లింపు జరగలేదని కమిటీ సభ్యులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం అనాలోచితంగా ఎలాంటి ముందుచూపు లేకుండా ఒక కుట్రపూరితంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది అక్రమాలకు పాల్పడితే భూభారతి పోర్టల్ ద్వారా ఆడిట్ నిర్వహించి అక్రమాలను గుర్తించి తక్షణమే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. ఇందుకు సంబంధించి తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వాస్తవ పరిస్ధితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న ఓ నాయకుడు వెయ్యి కోట్ల అవినీతి అని, మరో నాయకుడు పదివేల కోట్లు అని ఇంకొక్కరు భూభారతి పోర్టల్ అవినీతిమయమని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇదిలావుంటే ఇప్పటికే మొదటి విడతలో నాలుగు వేల మంది శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్సలు జారీ చేయగా ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో మరో రెండు వేల మందికి లైసెన్సలు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ లైసెన్సడ్ సర్వేయర్లతో రాష్ట్రంలో నక్షా లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇంటిలిజెన్స్ అదనపు డిజి విజయ్‌కుమార్ ,ఉన్నతస్థాయి కమిటీ సభ్యులు డిఐజీ ఎమ్. సుభాషిని, సిఎమ్ఆర్‌వో మకరంద్, ఏసీబీ ఎస్పీ సింధు శర్మ, సైబర్ క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, ఎన్ఐసి ప్రతినిధి శ్రీనివాస్ , హోంశాఖ సలహాదారు పి. శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌పై కెటిఆర్ అనుచిత భాష

- మతితప్పి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత
- మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతామన్న పొంగులేటి

**హైదరాబాద్,జనవరి24 నీలగిరి వార్త :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన కేటీఆర్ మాట్లాడుతున్న భాష సరిగా లేదని మతి లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి మీడియా సమావేశంలో విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు వ్యక్తిగతంగా తాను రిఫరెండంగా భావిస్తున్నానని అన్నారు. ఇప్పటికే రెండుసార్లు కేటీఆర్ రిఫరెండం అన్నారు. మళ్లీ ఇప్పుడు రిఫరెండం అంటున్నారు. ఇంతకు ముందు జరిగిందే ఈ ఎన్నికల్లో జరుగుతుంది. ఆనాడు సోయి లేకుండా ఇష్టం వచ్చినట్లు జిల్లాలను ఏర్పాటు చేసి ఇప్పుడు అగ్నిగుండం చేస్తామని మతిలేని మాటలు మాట్లాడుతున్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో ప్రజామోదంతో జిల్లాలను పునర్ వ్యవస్థీకరిస్తామన్నారు. బట్టకాల్చి మీద వేయడమే ప్రతిపక్ష పార్టీ పని అన్నట్లుగా ప్రధాన ప్రతిపక్షం వ్యవహరిస్తోంది. మా రెండేళ్ల పాలనలో ఏ తప్పు జరిగిందని మాట్లాడుతున్నారు. వారి పాలనలో అక్రమాలు జరిగినట్లుగానే ఇప్పుడు కూడా అలాగే జరుగుతున్నాయని భ్రమపడుతున్నారు. ఇంకా అధికారంలో ఉన్నట్లుగా వారి వ్యవహార శైలిఉంది. అధికారంలోకి వస్తామని పగటికలలు కంటున్నారు. ఒక్కో అవినీతి బయటకు వస్తోందని అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా భూములు కబ్జా చేసిన వారిని, రిజిస్ట్రేషన్ చలానా సొమ్ము కాజేసిన వారిని వదిలేది లేదని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు భూములు కాజేశారు. సిద్ధిపేట, సిరిసిల్ల జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాం. కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాం. అనేక అవినీతి, అక్రమాలు జరిగినట్టు నివేదికలో స్పష్టమైందని మంత్రి అననారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటి నుంచి 35 వేల లావాదేవీలు జరిగాయి. 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించాం. 9 జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు. ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా నిర్వహిస్తాం అని మంత్రి పొంగులేటి తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్‌లో ఫర్నీచర్ స్టాక్

- అందుకే మంటలు ఆర్పడానికి ఇబ్బందులు
- అగ్నిప్రమాదంపై ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ మాన్

**హైదరాబాద్,జనవరి24 నీలగిరి వార్త :**

తీవ్ర కలకలం రేపిన నాంపల్లి ఫర్నిచర్ షాపు అగ్నిప్రమాదంపై ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ మాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారంమీడియాతో మాట్లాడుతూ.. ఇది చాలా పెద్ద ప్రమాదమని.. మంటలు అదుపు చేయడం చాలా కష్టంగా మారిందని అన్నారు . ఫైర్ సిబ్బంది, రెస్క్యూ టీమ్స్ చాలా కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చాయని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ లో మొత్తం స్టాక్ స్టోర్ చేశారని ప్రమాద తీవ్రత పెరగడానికి ఇదే కారణమని విక్రమ్ సింగ్ మాన్ అన్నారు. బేస్మెంట్ 1,2 పార్కింగ్ కోసం ఉపయోగించాలి..కానీ బిల్డింగ్ యాజమాన్యం నిబంధనలను పాటించలేదని అన్నారు. తమతో పాటు ఎన్డీఆర్ఎఫ్ కూడా సహాయక చర్యలో పాల్గొంటుందని..మరో రెండు గంటలో రేస్క్యూ పూర్తి అయ్యే అవకాశం ఉందని అన్నారు. బస్మెంట్ లోనికి వెళ్ళడానికి మార్గం లేదని.. అదుకే ఆలస్యమైందని అన్నారు. బేస్మెంట్ లోకి వెళ్లేందుకు మార్గం లేకపోయినా డ్రిల్ చేసుకుంటూ బ్రేక్ చేసి వెళ్తున్నామని అన్నారు. రెస్క్యూ ఆపరేషన్ ప్రమాదం గురించి పూర్తి సమాచారం తెలియజేస్తామని అన్నారు విక్రమ్ సింగ్ మాన్. ఇదిలా ఉండగా.. సెల్లార్ లో చిక్కుకున్నవారిని బయటికి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందన్నారు.

# పోలీసు శాఖలో పదోన్నతులు బాధ్యతను పెంచుతాయి

- ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పదోన్నతులు బాధ్యతను పెంచుతాయని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. ఏఎస్సైగా పదోన్నతి పొందిన డి.దేవరాజు శనివారం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీసు శాఖలో పదోన్నతులు బాధ్యతను పెంచుతాయని, రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఏఎస్సైగా పదోన్నతి పొందిన డి.దేవరాజు ఎస్పీని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి చిహ్నాలను అలంకరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థలో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయన్నారు. పదోన్నతులు కేవలం హోదా మార్పు మాత్రమే కాదని, విధి నిర్వహణలో బాధ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. పదోన్నతి పొందిన సిబ్బంది తమ జీవనశైలిని మెరుగుపరుచుకుని ప్రజలకు మరింత చేరువగా ఉండి నిజాయితీతో సేవలు అందించాలని సూచించారు. ఈ మధ్య సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని అరికట్టేవిధంగా ప్రజలను జాగృతం చేయాల్సిన బాధ్యత పోలీసు సిబ్బందిపై ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని (ూతీతీఱవ ూశ్రీఱవ ాతీశీస్త్రతీఝఎ) విజయవంతం చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# బిజెపిలో అడువాల సురేష్ చేరిక



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మున్సిపల్ ఎన్నికల ముందు రాజకీయ సమీకరణాలు కొత్త మలుపు తిరుగుతోంది. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్‌లో అడువాల సురేష్ తన అనుచరులతో కలిసి బిజెపిలో చేరడం రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఇతర పార్టీలకు మింగుడు పడని పరిణామంగా మారింది. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేరబెల్లి రఘునాథ్, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్, రాష్ట్ర సీనియర్ నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అడువాల సురేష్ బిజెపి పార్టీలో చేరారు. జిల్లా కేంద్రంలో సురేష్ పారిశ్రామిక రంగంలో గుర్తింపు తోపాటు తపస్వి ఇంఫ్రా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తూ, సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు సహాయం, సామాజిక కార్యక్రమాలు, అభివృద్ధి పనుల్లో చురుకైన పాత్ర పోషించడం వల్ల పట్టణంలో సురేష్ కు విస్తృత స్థాయిలో మంచి పేరు ఉంది. ప్రజాసేవను మరింత విస్తృతంగా చేయాలనే లక్ష్యంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్న సురేష్ బిజెపి సిద్ధాంతాలు, అభివృద్ధి విధానాల పట్ల ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు తెలిపారు. 56వ డివిజన్‌తో పాటు మంచిర్యాల పట్టణంలో ఆయనకు ఉన్న అనుచరగణం బిజెపికి అదనపు బలంగా మారనుంది. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అడువాల సురేష్ చేరిక బిజెపి వ్యూహాలకు ఊపునివ్వడమే కాకుండా, ఇతర రాజకీయ పార్టీల్లో కలవరం రేపుతున్న అంశంగా రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

# సి.పి అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం అంబర్ కిశోర్ ఝా ఎదుట ఎనిమిది మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ మావోయిస్టులు శనివారం ఉదయం లొంగిపోయారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నగదు పునరావాసం అందిస్తున్నట్లు తెలిపారు. నేడు నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది రామగుండం కమిషనరేట్ పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు అలాగే లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని జనజీవన స్రవంతిలోకి రావడం జరిగిందని అన్నారు. ఈ ఎనిమిది మంది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ మరియు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారని అన్నారు. ధర్మాజీ శ్రీకాంత్ వెల్గటూర్ మండలం జగిత్యాల జిల్లా తెలంగాణ, ఛతీస్ ఘడ్ రాష్ట్రం నుండి పొడియం కాములు, ముడియం జోగ, కుంజం లక్కె, మోదం భీమ, కుంజం ఉంగా, ముడికం సుక్రం, ముడియం మంగు ఉన్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, ఆర్ ఐ శేఖర్, ఆర్ ఎస్ ఐ లు వెంకట్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ లేని ఆస్పత్రులకు నోటీసులు జారీ చేయాలి

- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆస్పత్రులకు జరిమానాలు విధిస్తూ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 అమలుపై కలెక్టరేట్ లో ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. అన్‌రిజిస్టర్డ్ ఆస్పత్రుల నివేదికలను డీఎంహెచ్ వో విద్య (ఱవీూ ఎఱఎఝ) ఆధ్వర్యంలో సేకరించి డీఆర్ఏ కమిటీకి సమర్పిస్తామన్నారు. జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ ఆమోదం మేరకు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది ఆస్పత్రికి వచ్చిన రోగుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, రోగులకు సరైన చికిత్స అందించాలని సూచించారు. ఆస్పత్రి రిజిస్ట్రేషన్ సమయంలో డీఆర్ఏ కమిటీకి సమర్పించిన ప్రైస్ లిస్ట్, ప్రొసీజర్‌ల ప్రకారమే రోగుల వద్ద ఫీజులు వసూలు చేయాలని ఆదేశించారు. అనుమతి పొందిన ఆస్పత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది మార్పులు జరిగితే వాటిని తప్పనిసరిగా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీకి తెలియ జేయాలన్నారు. ప్రతినెలా డీఎంహెచ్‌వో కార్యాలయానికి స్కానింగ్ రిపోర్టులు, సీ-సెక్షన్ రిపోర్టులు, అబార్షన్ రిపోర్టులు తదితర అవసరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.సమాజంలో వైద్యులకు ఉన్న గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ అన్నారు. మానవతా దృక్పథంతో రోగులకు సేవలందించాలని, ఫీజుల విషయంలో స్పష్టత పాటించాలని సూచించారు. డాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే ఐఎంఏ అసోసియేషన్ ద్వారా కలెక్టర్‌కు తెలియజేయవచ్చని తెలిపారు. జిల్లా వైద్యాధికారి డా.విద్య మాట్లాడుతూ.. నిబంధనలు ఉల్లంఘించిన ఆస్పత్రులపై రూ.50 వేల నుండి రూ.5 లక్షల వరకు జరిమానా విధించడంతో పాటు, అవసరమైతే సీజ్ చేయడం, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో పీవోడీ ఆర్ఏ శిరీష, వెంకట్ స్వామి, డెమో వేణుగోపాల్, హెచ్‌వో చలపతి, అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్యులు పాల్గొన్నారు.

# సొంత చెల్లెలే ఫోన్ ట్యాప్ బారిన పడ్డారు

- కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలి - కెటిఆర్ తీరుపై మండిపడ్డ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,జనవరి24 నీలగిరి వార్త :**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేస్తున్న విమర్శలపై పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. వ్యక్తిగత హననం జరుగుతోందని కెటిఆర్ అనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ పరిధిలోనే విచారణ సాగుతోందని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే అధికారంలోకి రాగానే చర్యలు ఉండేవని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెటిఆర్ ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఇద్దరి మధ్య సంభాషణ వినడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని అన్నారు. కెటిఆర్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ కుటుంబం అలీబాబా 420 దొంగల మాదిరిగా దోపిడీకి పాల్పడిందని మహేశ్ గౌడ్ తీవ్రవిమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ స్టువర్ట్ పురం దొంగల బ్యాచా మారిందన్నారు. ఆరనీకుమా ఈకార్తీకదీపం అనే ముందు, మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దీపం ఆరిపో కుండా చూసుకోవాలని సెటైర్లువేశారు. ఫోన్ ట్యాపింగ్పై కెటిఆర్ మాట్లాడటం పూర్తిగా హాస్యా స్పదమన్నారు. తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే ఇప్పటివరకు సరైన సమాధానం చెప్పలేదని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు చాలాతీవ్రమైనదని, దీనిని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని స్పష్టం చేశారు. అధికారులకు కూడా పరిమితులు ఉంటాయని అన్నారు. కాళేశ్వరం అవినీతి పై కెసిఆర్ కుటుంబంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ను తాను నేరుగా ప్రశ్నిస్తున్నానని చెప్పారు. అలాగే బిజెపి నేతలపై ఉన్న ఇడి కేసులు ఎందుకు పెండింగ్లో ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ కీలక ప్రశ్న లేవనెత్తారు. దేశ భద్రతకు ముప్పుగా మారే శక్తులపై మాత్రమే ఫోన్ ట్యాపింగ్ జరుగు తుందని, అలాంటప్పుడు సినిమావాళ్లఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. నక్సలైట్లతో లావాదేవీలు జరుగుతున్నాయన్న అనుమానంతో తన ఫోన్ను కూడా ట్యాప్ చేశారని తెలిపారు. కెసిఆర్ కుటుంబంలో తగాదాలకు అసలు కారణం వాటాల పంపకంలో తేడాలేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ పాలనలో కేవలం మూడు నెలల్లోనే 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఆరోపించారు. తన మిత్రుడి ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని తెలిపారు.

# గర్భిణీలకు పోషకాహారం పంపిణీ






**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం ప్రాంగణం నందు ఐదు సెంట్ల స్థలాన్ని పోషణ ఆహారాన్ని పెంచడానికి కొవ్వూరు ఐసిడిఎస్ వారికి కేటాయించడం జరిగింది.ఐసిడిఎస్ సిడిపిఓ కె నాగలక్ష్మి ఆధ్వర్యంలో వారి యొక్క సిబ్బంది గత రెండు నెలలుగా ఆకుకూరలు మరియు కాయగూరలు అరటి మొదలగు వాటిని సేంద్రీయ పద్ధతిలో పండించుచున్నారు ఆర్డీవో రాణి సుస్మిత అధ్యక్షతన సేంద్రియ పద్ధతిలో పండించిన ఆకుకూరలు కూరగాయలు కొవ్వూరు అర్బన్ గర్భవతులకు అందించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ కంఠ మణి రామకృష్ణ హాజరయ్యారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సేంద్రియ పద్ధతిలో పండించిన ఆకుకూరలు కాయకూరలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆకుకూరల ప్రాముఖ్యత గురించి సేంద్రియ పద్ధతిలో రసాయనక మందులు వాడకుండా పండించిన ఆకుకూరలు కూరగాయలు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది అని ఇటువంటివి గర్భవతులు తీసుకుంటే పుట్టబోయే బిడ్డలు చాలా ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రతి ఇంటిలో కూడా ఈ విధంగా సేంద్రియ పద్ధతిలో ఆకుకూరలు వేసుకుని వాడుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది అని మరియు ఈ కార్యక్రమాన్ని ఆర్డిఓ రాణి సుస్మిత చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ ఐసిడిఎస్ సిబ్బంది ఎంతో కష్టపడి ఈ విధంగా పెంచి గర్భవతులకు ఇవ్వడం అభినందినీయమని తెలియజేశారు. అదే విధంగా జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని కిశోర బాలికలతో అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆర్డీవో రాణి సుష్మిత మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి పాల్గొన్నారు.బేటి బచావో బేటి పడావో . ఆడపిల్లను చదివిద్దాం ఆడపిల్లను రక్షిద్దాం అనే నినాదాలతో ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత మరియు ప్రస్తుత పరిస్థితులలో బాలికలు ఎటువంటి అవగాహనను కలిగి ఉండాలి ఆత్మరక్షణ గురించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన సమాచారాన్ని తెలియజేయడం జరిగింది., ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి ఆళ్ళ హరిబాబు అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ టౌన్ ప్రెసిడెంట్ అర్జీలలి రామకృష్ణ కొవ్వూరు మండల ప్రెసిడెంట్ బేతిన నారాయణ టౌన్ జనరల్ సెక్రెటరీ పొట్రు మురళి సొసైటీ చైర్మన్ బొల్లిన నాగేంద్ర , పెనుమాక జయరాజు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గోన్నారు.

# కొద్దిపాటి జాగ్రత్త... కొండంత అండ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా రహదారి భద్రతను పాటించాలని ఏషియన్ పెయింట్స్ కమర్షియల్ ఆఫీసర్ మారిశెట్టి హరీష్ కుమార్ పేర్కొన్నారు.కొవ్వూరు పట్టణంలో శనివారం జాతీయ భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఏషియన్ పెయింట్స్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ మెరక వీధి నుంచి విజయ విహార్ సెంటర్ వరకు నిర్వహించారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, మద్యం తాగి వాహనాలను నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, క్షతగాత్రులను ఆదుకునేందుకు 108 వాహనాలు అందుబాటులో ఉన్నాయంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్ కుమార్ మాట్లా డుతూ " శిక్షణతో భద్రత-- సాంకేతికత ద్వారా పరివర్తన" నినాదంతో నేడు రవాణా శాఖ మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నారు అన్నారు.రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని రోడ్డుపాలు చేస్తుందని, కేవలం హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాన్ని కాపాడుకోవడమే కాక కుటుంబానికి ఆధారంగా నిలుస్తామన్నారు.సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల తాము ప్రమాదాలకు గురికావడమే కాకుండా, ఎదురుగా వస్తున్న వారిని ఢీకొనడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని దీనివల్ల అభం, శుభం తెలియని అనేక మంది ప్రాణాలు కోల్పోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని కావున సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని పేర్కొన్నారు.మద్యం నిండు జీవితాలను చిదిమేస్తుందని, ప్రతి ఒక్కరు గ్రహించి డ్రైవింగ్ చేసే సమయంలో మద్యం సేవించకూడదని సూచించారు. కార్యక్రమంలో ఏషియన్ పెయింట్స్ డిపో మేనేజర్ దువ్వాడ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.




# ఆదోని జెపిసి పిలుపు మేరకు బంద్ కు సంపూర్ణ మద్దతు తెలపిన వైసీపీ

**- ఆదోని నీ జిల్లాగా సాధించే వరకు ఉద్యమం ఆగదు..మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి...**

**మంత్రాలయం, జనవరి 24 నీలగిరి వార్త**

మంత్రాలయం:-రెండో ముంబాయిగా పేరు గాంచిన ఆదోని ని జిల్లా చేయడానికి అన్ని సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని,అభివృద్ధిని ఆమడ దూరంలో ఉన్న పశ్చిమ ప్రాంతమైన ఆదోని ని జిల్లా సాధించే వరకు ఉద్యమం ఆగదని వైసీపీ ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి అన్నారు.ఆదోని జిల్లా జేఏసి పిలుపు మేరకు 5 నియోజకవర్గాల బంద్ కు వైసిపి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది.అందులో భాగంగా శనివారం రోజు న మంత్రాలయం నందు చేపట్టిన భారీ ర్యాలీతో ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి బయలుదేరి,రాఘవేంద్ర కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,5 నియోజకవర్గాల ప్రజలంతా ఆదోని జిల్లా కావాలని కోరుకుంటుంటే,ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి మాత్రం ఎమ్మిగనూరు జిల్లా కావాలనడం సిగ్గుచేటు అని, త్వరలోనే జేఏసీ నాయకులను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో భేటీ చేయిస్తామని, జిల్లా అవస్యకతను గూర్చి ఆయనకు వివరించడం జరుగుతుందన్నారు. ఏది ఏమైనా ఆదోని నీ జిల్లాగా సాధించే వరకు ఉద్యమం ఆగదని ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,నాయకులు, మంత్రాలయం నియోజకవర్గం నాలుగు మండలాల ఇన్చార్జిలు, అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య,మరియు కార్యకర్తలు, రైతులు పైద్ద ఎత్తున పాల్గొనీ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది.




# చత్రపతి శివాజీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన భవనము ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం

**జంగారెడ్డిగూడెం జనవరి 24:- నీలగిరి వార్త**

చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా నిర్మించబడిన రూసా భవనము, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ఏలూరు నియోజకవర్గం పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ చేతుల మీదగా శనివారం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీ ఎస్ ఆర్ ఫండ్స్ నుంచి 20 కంప్యూటర్లు, ప్రొజెక్టర్, డిజిటల్ బోర్డ్ కళాశాలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ యువతకు స్కిల్స్ కావాలనే ఉద్దేశంతో ఉద్యోగాలకు ఉపయోగపడే విధంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ల్యాబ్ లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు పూర్వకాలంలో ఇంటర్నెట్,సిడి, డివిడిలు ఫ్లాపీ డిస్క్ లను ఉపయోగించే వాళ్ళమని ఇప్పుడు సాఫ్ట్వేర్ బాగా అభివృద్ధి చెందిందని ఏఐ టెక్నాలజీ అభివృద్ధి చెందిన తర్వాత యువత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై పట్టు సాధించాల్సిన అవసరం ఉందని ఇంటిలో ఉపయోగించే రోబోట్లు సైతం ఏ ఐ టెక్నాలజీ తోనే పని చేస్తున్నాయని, రాబోయే రోజులలో క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటం టెక్నాలజీ వస్తుందని ఈ విధంగా వస్తున్న టెక్నాలజీలను యువత సద్వినియోగం చేసుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని కాబట్టి విద్యార్థులు ఏ ఐ టెక్నాలజీ పై పట్టు సాధించాలనే ఉద్దేశంతోనే సంవత్సరం పాటు అందరము కృషి చేసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ లను తీసుకువచ్చామని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవటమే కాకుండా ప్రతి ఇంటిలోనూ ఒక వ్యాపారవేత్త ఉండాలని వ్యాపారవేత్తలు కూడా నూతన విధానాలపై దృష్టి పెట్టాలని వారికి సైతం టెక్నాలజీ అవసరం అవుతుందని కాబట్టి భవిష్యత్తులో ఏ రంగంలో ఉండాలన్న టెక్నాలజీ అనేది తప్పనిసరి అని కాబట్టి అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ కళాశాల పూర్వ విద్యార్థి దాసరి శేషు కుమార్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థిగా ఈ కళాశాలలో చదువుకున్నందుకు గర్వపడుతున్నానని విద్యార్థులు చదువుకోవడానికి వారి భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా ఏఐ ల్యాబ్ తీసుకురావడంతో పాటు అవకాశం ఉంటే కళాశాల అభివృద్ధికి ఉపయోగపడేవిధంగా అంతర్గత రోడ్లు, సైకిల్ షెడ్, వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలోని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. ప్రసాద్ బాబు మాట్లాడుతూ కళాశాలకు ఆర్టిఫిషియల్ అంతా క్వాంటం టెక్నా లజీ పైనే ఆధారపడి ఉంటుంది అని విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఉపయోగప డేటటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ను విద్యార్థులందరూ ఉపయోగిం చుకొని టెక్నా లజీలో ముందంజలో ఉండే విధంగా కృషి చేస్తామని దానికి పూర్తి సహాయ సహకా రాలు విద్యార్థులకు అందిస్తామని అన్నారు. అదే విధంగా కళాశాల అభివృద్ధికి ఉప యోగపడేటటు వంటి ప్రతిపాదన ను పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కి అందజేశారు. ఇతర పార్టీ కార్యకర్తలు, కళాశాల విద్యా ర్థులు పాల్గొన్నారు.




# పవన్ కళ్యాణ్ పాండవ సేన సభ్యుల సేవా కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామం లో పవన్కళ్యాణ్ పాండవ సభ్యులు టీమ్ పవన్కళ్యాణ్ స్పూర్తితో మా వంతు బాధ్యతగా ఐ పంగిడి పంచాయతీ కార్మికులకు,,స్లిప్పర్స్,స్టాప్ కు,మహిళలకు మొత్తం 22 మంది స్టాప్ అందరికీ జనసేన పార్టీ కార్యాలయం దగ్గర అందరికీ నూతన వస్త్రాలు,చీరలు అందించటం జరిగింది.ఈ కార్యక్రమం లో కొవ్వూరు ఏఎంసీ డైరెక్టర్ జనసేన సినియర్ నాయకులు కొప్పాక విజయ్ కుమార్,గ్రామాధ్యక్షులు వాసిరెడ్డి వేంకటేష్, పెరుగు శివ, మడిచర్ల నాగరాజు పూటి జగదీష్,8వ వార్డు జనసేన ఏకైక వార్డు నంబరు వీరమహిళ కొడమంచిలి నాగమణి, పెరుగు సూరిబాబు మొదలైన జనసైనికులు పాల్గోనటం జరిగింది.



# మంత్రాలయంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**మంత్రాలయం, జనవరి 24 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలోని స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, బిజెపి ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రూపొందించిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమని ప్రజల జీవితాల్లో నిజమైన మార్పుకు బాటలు వేస్తోందని ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి యువకుడికి ఉపాధి,ప్రతి గ్రామానికి ప్రగతి చేరాలన్నదే కూటమి ఆశయమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో నూర్జహాన్,ఏపీవో భక్తవచలం, సెక్రెటరీ ఉపేంద్ర రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఆర్. లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, ఎంపీటీసీ వెంకటేశ్,సొసైటీ డైరెక్టర్ డీసీసీ తిమ్మప్ప, నరసింహ తిమ్మప్ప, పవన్ కుమార్, మల్లికార్జున,రఘు, శివ,డేవిడ్, రాజన్న, మేకల నరసింహులు, మరియు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్య వజ్రాయుధం పొత్తూరి రామరాజు

**నర్సాపురం జనవరి 24 నీలగిరి వార్త**

నరసాపురం పట్టణంలోని 25 వ వార్డు ఉన్న మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఈరోజు ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ డే దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ జోనల్ సెక్రెటరీ తాడివాడ రమేష్ ఆధ్వర్యంలో, స్కూల్ కరెస్పాండెంట్ సెక్రెటరీ గణపతి అధ్యక్షతన వేడుకలను ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూవిద్య మానవ జీవితానికి పునాది. ఇది వ్యక్తిగత అభివృద్ధి, జ్ఞానాన్ని పెంపొందించడం, మరియు సామాజిక-ఆర్థిక సాధికారతకు కీలక సాధనం. విద్య విమర్శనాత్మక ఆలోచనను పెంచి, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. ఇది పేదరికాన్ని తగ్గించి, మెరుగైన జీవన ప్రమాణాలను అందిస్తూ దేశాభివృద్ధికి తోడ్పడుతుంది. విద్య మనిషిలో దాగి ఉన్న అంతర-జ్ఞానాన్ని వెలికితీసి, వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తుందివిద్య యొక్క లక్ష్యం వాస్తవాల జ్ఞానం కాదు, విలువల జ్ఞానం. అని అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ యాజమాన్యం రామరాజు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ సాధికార కన్వీనర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్( రవి) నాగిడి రాంబాబు దొంగ పద్మారావు దొంగ మురళి మావూరి ఆనంద్ యలమంచిలి విజయ్ ఆకాశపు వేణు పైల రమణ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

